WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం మే 16, 2025 | సంపుటి - 21 | సంచిక 239 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ స్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



వివరాలు 4లో..

TV3 CHANNEL

## ట్రంప్ వ్యాఖ్యలను పట్టించుకోవద్దు

- అన్నీ తన ఘనతే అని చాటుకునే రకం
- మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన వ్యాఖ్యలు

## పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

**కళ్లకు గంతలు కట్టి మాటలతో హింస**



2

**న్యూఢిల్లీ, (నినాదం):** పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

**ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం**



2

జమ్మూకశ్మీర్ అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి.

## రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

- 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు
- 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఎస్‌పిబి సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి



*రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఆరు ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని వీటి ద్వారా 4,50, 934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.*

**అమరావతి (నినాదం):** ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ ఎస్ఐపీబీ సమావేశం ముగిసింది. 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ–, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ▸▸తరువాయి 2లో

## రెడ్ బుక్‌ను వదిలేది లేదు

- వైసిపి చేయని అనేక పనులు చేస్తున్నాం
- జగన్ నిర్వాకం వల్లనే ట్రూ అప్ ఛార్జీల వసూలు
- చంద్రబాబు చొరవతో పెద్ద కంపెనీల రాక
- నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కార్యకర్తలకు నారా లోకేశ్ పిలుపు

దీనిపై మనం మాట్లాడకపోతే దెబ్బతింటాం. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. అనంతపురానికి రూ. 22వేల కోట్ల విలువైన భారీ సోలార్ విండ్ ప్రాజెక్టు వస్తోంది. విశాఖకు టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ వస్తోంది. రాబోయే ఐదేళ్లలో మనపిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు.. ప్రతి కార్యకర్త మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4వేల పెన్షన్ ఇవ్వడం లేదు. అవ్వ తాతలకు అండగా నిలిచేందుకే పెన్షన్ పెంచాం, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం. వాటిగురించి పార్టీ కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లి మాట్లాడాలని పిలుపునిచ్చారు..



5

*రెడ్ బుక్ మరువను... కేడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని వదలనని అంటూ మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టం చేశారు.. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయలేనిది 11నెలలో చేసి చూపించాం అని లోకేష్ అన్నారు.. కరెంటు చార్జీలు పెంచమని చెప్పాం. జగన్ నిర్వాకం వల్లే ట్రూ అప్ చార్జీలు వేయాల్సి వస్తోంది.*

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు

- చట్టాన్ని అతిక్రమించే పోలీసులపై చర్యలు తప్పవు
- మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక



**గుంటూరు(నినాదం):** కొంతమంది పోలీస్ అధికారులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. నిబంధనలు అతిక్రమించిన పోలీసు అధికారులను ఎవర్ని వదలం.. కచ్చితంగా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజుల్లో సంవత్సరం కావస్తుంది.. ▸▸తరువాయి 5లో

## అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకలు

- ఆమె ముందుచూపుతో అనేక సంస్కరణలు చేపట్టారు
- నివాళి అర్పించిన దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ, (నినాదం):** ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి హోల్కర్ ఆలోచించి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేశారని చెప్పారు. పరిశ్రమలకు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటిపై ఆనాడే ▸▸తరువాయి 2లో

## అంగరంగ వైభవంగా సరస్వతి పుష్కరాల ప్రారంభం

**మొదటి పుష్కర స్నానమాచరించిన పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి.... మంత్రి శ్రీధర్ బాబు దంపతులు**

**మహాదేవపూర్ మే 15, (నినాదం న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర క్షేత్రంలో అంగరంగ వైభవంగా సరస్వతి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజతో వేద పండితుల మంత్రోచ్చారణలతో ఉదయం 5 44 నిమిషాలకు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా సరస్వతి పుష్కరాలను ప్రారంభించారు. త్రివేణి సంగమ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి సరస్వతి నదిలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ దంపతులు, భూపాలపల్లి ఎమ్మెల్యే ▸▸ 2లో



## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

- ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
- బీహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు



**పాట్నా, (నినాదం):** దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ▸▸తరువాయి 2లో

## కాళేశ్వర పర్యాటక అభివృద్ధికి 200 కోట్లు

- సరస్వతీ పుష్కరాలలో పుణ్యస్నానమాచరించిన ముఖ్యమంత్రి
- పుష్కర స్నానం ఆచరించి పునీతులు కండి : రేవంత్ రెడ్డి





**భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్, (నినాదం):** అత్యంత వైభవంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పుణ్యస్నానమాచరించారు. సాయంత్రం 4:15 గంటల కు హెలికాప్టర్ ద్వారా కాలేశ్వరం చేసుకున్న ముఖ్యమంత్రికి దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ లు స్వాగతం పలికారు. త్రివేణి సంగమ నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని రెండు వైపులా శత్రువేల మూర్తుల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం త్రివేణి సంగమ క్షేత్రంలో పుణ్యస్నానము ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులకు పండితులు మహాదాశిర్వాదాన్ని అందించారు. దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్లు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు పట్టు వస్త్రాలను అందజేశారు.అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు గణనీయంగా చేశారని భక్తులందరూ పుణ్యస్నానాలు ఆచరించి పునీతులు కావాలని కోరారు. ▸▸ 2లో

## పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందే



- కంచె గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరించండి
- యథాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- వందల ఎకరాలను ఎలా పునరుద్ధరణ చేస్తారో చెప్పాలి
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 23కి వాయిదా వేసిన ధర్మాసనం

**హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.**

**న్యూఢిల్లీ, (నినాదం):** లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలుపెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో ▸▸తరువాయి 2లో

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?
- రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ

**న్యూఢిల్లీ, (నినాదం):** తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పు సందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు.



## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

- తక్షణమే చెల్లించి ఆదుకోండి
- సిఎం రేవంత్‌కు బండి లేఖ



**హైదరాబాద్, (నినాదం):** తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ▸▸తరువాయి 2లో

## అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా

- కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
- సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా
- మండిపడ్డ మంత్రి సీతక్క



**ములుగు, (నినాదం):** మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు.

2

## స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన

- కనిష్ట ధర 12..గరిష్ట ధర 75కు పెంపు
- 17వ తేదీనుంచి అమల్లోకి వస్తున్నట్లు ప్రకటన



**హైదరాబాద్, (నినాదం):** మెట్రో రైలు ప్రయాణించే ప్రయాణికులకు ధరలవాత మొదలయ్యింది. ధరలను పెంచుతూ..

## పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడిరచాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్‌ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారని సమాచారం. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు– కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు– భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్‌ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్‌ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

## రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, గదుల కొరత ఉందన్న ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున టల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని వెల్లడిరచారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె. విజయానంద్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీగేటు బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు– కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టుకుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన

నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు– హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడిరచింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది. అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టు–కుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది. దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు– సమాచారం. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది.

# ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండిరచారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడిరచింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించుకునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిరచాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు– ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశిరచింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

# అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా

ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు– చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్‌ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె–టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు–కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మ గౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు–ందని సూచించారు. అబద్దాలకు అంబాసిడర్‌గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.

## సన్నబియ్యం

# ఆగని స్మగ్లింగ్

- మంచిర్యాల కేంద్రంగా దందా
- పథకం మారినా తగ్గని అక్రమ రవాణా
- పెద్దపల్లి జిల్లాలో తొలికేసు
- పంపేవాళ్లు మినహా తేలని కొనే దొంగలు
- లోతుగా విచారించాలంటూ డిమాండ్






**కరీంనగర్ బ్యూరో,మే 15(నినాదం):**

పేదల భోజనం కోసం ఏటా కేటాయిస్తున్న సుమారు రూ 10 వేల కోట్లు అక్రమార్కుల పాలవుతున్నాయని రేవంత్ ప్రభుత్వం గతనెల సన్నబియ్యం పంపిణీని ప్రారంభించింది. దీంతో రేషన్ అక్రమ రవాణాకు అడ్డుకట్టపడుతుందని ప్రభుత్వంతో పాటు సామాన్య ప్రజలూ భావించారు. మూలం నశించేదాక రోగానికి అంతముండదన్నట్లుగా పథకం మారినా రేషన్ స్మగ్లర్లలో మాత్రం మార్పురావటంలేదు. గ్రామీణ ప్రాంతాలు మినహా పట్టణాల్లోంచి సదరు దొంగలు సన్నబియ్యాన్ని సైతం స్మగ్లింగ్ చేయటం మొదలెట్టారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం ఠాణా పరిధిలో రెండురోజుల క్రితం భారీ మొత్తంలో రేషన్ బియ్యం గల లారీ పట్టుబడటమే దీనికి తార్కానం. మంచిర్యాల జిల్లాలో లోడై ఉదయం పూటే సదరు లారీ తరలివెళ్లటం,పట్టుబడ్డ లారీలోని డ్రైవరు విచారణలో ఓ పరిమిత సమాచారం మాత్రమే తెలపటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

### ఎవరీ మోతెశేఖర్ ?

పోలీసుల వివరణ ప్రకారం ధర్మారంలో పట్టుబడ్డ బియ్యం లారీ హన్మకొండజిల్లాకు చెందిన మోతె శేఖర్ కు వెళుతోందని తేలింది. కానీ అతనినుండి చివరగా వెళ్లేది ఎవరికనేది అంతుచిక్కటంలేదు. సంబంధిత అధికారులు, పోలీసులు సదరు శేఖర్ ను పట్టుకుని విచారణ లోతుగా జరిపితే బియ్యం అక్రమ రవాణా పూర్తి గుట్టు బయటపడే అవకాశాలున్నాయి. ఆదిశగా పోలీసులు చొరవచూపి ప్రభుత్వం అప్రతిహతంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం నిర్వీర్యం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# అమెరికాలో ప్రమాదానికి గురైన పర్వతారోహకులు

## భారతీయ సంతతికి చెందిన వ్యక్తి మృతి

న్యూయార్క్: అమెరికాలో విషాద ఘటన చోటుచేసుకుంది. పర్వతారోహణకు వెళ్లిన బృందంలో ముగ్గురు దుర్మరణం చెందారు. అందులో భారతీయ సంతతికి చెందిన ఒకరు ఉన్నట్లు గుర్తించారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని నార్త్ క్యాస్కేడ్స్ పర్వతారోహణకు వెళ్లిన ఓ బృందం ప్రమాదానికి గురయ్యింది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన విష్ణు ఇరిగిరెడ్డి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలతో బయటపడిన మరో యువకుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు– తెలిసింది. సియాటెల్‌లోని ప్రముఖ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్న విష్ణు (48).. మరో ముగ్గురు స్నేహితులతో కలిసి పర్వతారోహణ కోసం నార్త్ ఎర్లీ వింటర్స్ స్పియర్స్ ప్రాంతానికి వెళ్లారు. దిగే సమయంలో ప్రతికూల వాతావరణం ఎదురయ్యింది. ఈ క్రమంలో వారి యాంకర్ పాయింట్ అదుపుతప్పి 200 అడుగుల లోతులో పడిపోయారు. అందులో ప్రాణాలతో ఉన్న ఓ యువకుడు మాత్రం 64కి.మీ మేర నడిచి.. ఎట్టకేలకు సురక్షిత ప్రాంతానికి చేరుకొన్నాడు. ప్రమాద విషయాన్ని అధికారులకు వెల్లడిరచడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు.. హెలికాప్టర్ సాయంతో మృతదేహాలను బయటకు తీసుకువచ్చినట్లు– సమాచారం. భారత్‌కు చెందిన విష్ణు ఇరిగిరెడ్డి సియాటెల్‌లో స్థిరపడ్డారు. గ్రేటర్ సియాటెల్‌లో ఉన్న ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ ఫ్లూక్ కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ విభాగానికి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. అక్కడ పేరుగాంచిన నిపుణుల్లో ఒకడిగా గుర్తింపు పొందడంతో పాటు స్థానికంగా నిర్వహించే కార్యక్రమాల్లో క్రియాశీలంగా వ్యవహరించేవారు.

## అంగరంగ వైభవంగా సరస్వతి పుష్కరాల ప్రారంభం

గండ్ర సత్యనారాయణ రావు,హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కర స్నానాలు ఆచరించారు. ఉదయం వేక్వజామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడుని ఆహ్వానించె కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తరలివస్తున్న భక్తజనం ఉదయం నుండే సరస్వతీ నదిలో పుష్కర స్నానాలు ఆచరించినందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాలేశ్వరం ప్రాంతానికి చేరుకుంటున్నారు ప్రభుత్వం ఏర్పాటు సౌకర్యాలను వినియోగించుకుంటూ త్రివేణి సంఘంలో పుణ్యస్నానాలు ఆచరించారు అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని, మహా సరస్వతి ని దర్శించుకొని పునీతులయ్యారు. భక్తులకు అన్ని సౌకర్యాలు సరస్వతి పుష్కరాల లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఆయా శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. గత కొద్దిరోజులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో ఆయా శాఖల అధికారు భక్తుల సౌకర్యార్థం పుణ్యస్నారాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా సౌకర్యాలు కల్పించినట్లు మంత్రి వివరించారు.

## పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందే

120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విష యం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వం సాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది.

ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

శ్రీనగర్ : ఈ నేపథ్యంలోగురువారం ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతాబలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు, ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు– గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు– ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు– సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపోరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది. రెండు రోజుల క్రితం కూడా షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ కెల్లార్ పేరుతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు హతమవడంతో పాటు– భారీగా ఆయుధాలను స్వాధీనం చేస్తున్నారు. అంతేకాకుండా మందుగుండు సామాగ్రిని కూడా భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తానికి పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టు–కోవాలనే సంకల్పంతో భద్రతాబలగాలు ముందుకు సాగుతున్నాయి.

## క్యాన్సర్‌తో మృతిచెందిన కుటుంబానికి బాసట

హైదరాబాద్ ఎల్బీ నగర్‌కు చెందిన రఘు, మంజుల దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వేదవల్లికి (5) 2022లో తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమెకు బ్లడ్ క్యాన్సర్ అని తేల్చారు. పాపను రక్షించుకునేందుకు రెండేళ్ల పాటు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల చుట్టూ తిప్పారు. చికిత్స వ్యయం నానాటికీ భారమవడంతో 2024లో ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వేదవల్లి చికిత్సకు అవసరమైన రూ.8 లక్షలను మంజూరు చేశారు. చికిత్స అందించినప్పటికీ అప్పటికే వ్యాధి తీవ్రత పెరగడంతో గతేడాది చివరలో వేదవల్లి మరణించింది. ఆమె చికిత్సకు గతంలో ఆ కుటుంబం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. దీంతో ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.7 లక్షలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మంజూరు చేసిన రూ.7 లక్షల చెక్కును సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు వేదవల్లి తండ్రి రఘుకు గురువారం సచివాలయంలో అందజేశారు.

## కాళేశ్వర పర్యాటక అభివృద్ధికి 200 కోట్లు

కాలేశ్వరం పర్యాటక అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు 100 కోట్లు అడిగాడని రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటు అందించే శ్రీధర్ బాబు నియోజకవర్గంలో ఉన్న శ్రీ కాళేశ్వర క్షేత్రానికి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గోదావరి పుష్కరాల వరకు 200 కోట్లు మంజూరు చేస్తానని వరాల జల్లు కురిపించాడు. మంథని ప్రాంతం నుండి దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా దుద్దిల్ల శ్రీపాదరావులు ఎనలేని సేవలు అందించారని ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటున అందిస్తూ రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్తున్నాడని కొనియాడారు. వచ్చే గోదావరి పుష్కరాలు కాలేశ్వరం క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖకు సూచించారు. అనంతరం సరస్వతి ఘాటు వద్ద కాశీ నుంచి వచ్చిన పండితులతో నది హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పుణ్యస్నానాల ఆచరించిన మంత్రులు సరస్వతి పుష్కరాలు మొదటి రోజున రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, గండ్ర సత్యనారాయణ రావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు వీఐపీలు అధికారులు సరస్వతి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అదృష్ట అధికారులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.



MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**డిమాండ్ నోటీసు**

ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. ఎస్.ఓ. 3466(ఇ) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్-సెక్షన్ (1)లోని క్లాజ్ (ఎం) యొక్క సబ్-క్లాజ్ (4) క్రింద ఆర్థిక సంస్థ మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద నమోదైన కంపెనీగా నమోదిత కార్యాలయం: IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ- 680567 మరియు భారత దేశంలోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి నివాస యూనిట్ల యొక్క నిర్మాణం మరియు/లేదా కొనుగోలు కొరకు అడ్వాన్సింగ్ లోన్స్ వ్యాపారం చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ 2లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందియున్నారు మరియు SARFAESI చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్‌ను జారీ చేసినారు. కాని కొన్ని కారణాల వలన కొన్ని నోటీస్‌లు అందజేయబడలేదు. అందుకు అదనముగా దిగువ పేర్కొనబడిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం ఈ బహిరంగ నోటీస్ రూపములో సదరు రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఎల్ఏఎన్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | నోముల లోహిత్, దామెర రాధిక, నోముల జనార్ధన్, నోముల మల్లేష్/ NHL01110008384/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ రాష్ట్రం, పిన్‌కోడ్: 505503, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం తాలూకా, రేగులగూడెం గ్రామం, ఇం.నెం.3-14, బిల్ట్ అప్ ఏరియా 865.95 చ.అ.లతో 337.08 చ.గ.ల విస్తీర్ణం. తూర్పు- నోములా రాజబాబు ఓపెన్ ప్లేస్, పశ్చిమం- నోములా రాజబాబు ఓపెన్ ప్లేస్, దక్షిణం- రోడ్, ఉత్తరం- నోములా రాజబాబు ఓపెన్ ప్లేస్. | 15-04-2025 | 19-04-2025 & Rs.1422933/- |
| 2 | ఇరికిల్ల లక్ష్మి, ఇరికిల్ల రవి ప్రసాద్/ MHL01090029487/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505212, పిఓ లక్కారం బిఓ, పెద్దపల్లి, మంథని, పెద్దపల్లి జిల్లా, మచ్చుపేట మండలం, మచ్చుపేట గ్రామం వద్ద ఉన్న 278.13 చదరపు గజాల విస్తీర్ణంతో ఇంటి నెం.2-40 యావదాస్తి. తూర్పు- ఇరికిల్ల రాజయ్య యొక్క ఖాళీ భూమి, పశ్చిమం- పులిపాక ఓదెలు యొక్క ఖాళీ భూమి, దక్షిణం- జీపి రోడ్, ఉత్తరం- ఇరికిల్ల చంద్రయ్య ఇల్లు. | 15-04-2025 | 19-04-2025 & Rs.536852/- |
| 3 | దుబాసి స్రవంతి, దుబాసి శంకర్/ MHL01090028355/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 504216, ఆదిలాబాద్, పిఓ జైపూర్ ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల మండలం, కంకూర్ గ్రామం వద్ద ఉన్న 128.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 1-195 నంబర్ ఇంటిని కలిగి ఉన్న ఇల్లు యావదాస్తి. తూర్పు- రేగుంట బాపు ఇల్లు, పశ్చిమం- రేగుంట పోచం ఇల్లు, దక్షిణం- రోడ్డు, ఉత్తరం- దుర్వాసి శ్రీనివాస్ ఇల్లు. | 15-04-2025 | 19-04-2025 & Rs.291058/- |
| 4 | షేక్ హసీనా బేగం, షేక్ జాకీర్ హుస్సేన్/ MHL01110027933/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ పిన్: 503175, నిజామాబాద్, పిఓ కంజర్ బిఓ, నిజామాబాద్ జిల్లా, ఎస్ఆర్ఓ నిజామాబాద్, నిజామాబాద్ పరిధిలోని ముగ్పల్ మండలం, కంజర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 133.33 చ.గ.ల విస్తీర్ణము గల భూమి, 100.00 చ.అ.ల ఎస్ షెడ్ రూఫ్ ప్లింత్ ఏరియాతో నెం. 5-56/1 గల గృహం యావదాస్తి. తూర్పు- జమాల్ ఓపెన్ ప్లేస్, పశ్చిమం- పొరుగువారి ఓపెన్ ప్లేస్, దక్షిణం- పొరుగువారి భూమి, ఉత్తరం-రోడ్డు (కంజర్ నుండి ముగ్పాల్). | 15-04-2025 | 19-04-2025 & Rs.739864/- |

ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పై, పైన చూపించిన విధముగా రావల్సిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా వారిని కోరుతూ పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. రావల్సిన పూర్తి బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనచో, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు. చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొనబడిన విధముగా ఇతర పద్ధతులలో నోటీసుల యొక్క సర్వీస్ కొరకు చర్యలు కూడా తీసుకొనబడినవి. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు నోటీస్ ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు మరియు MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో తిరిగి చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీరు గమనించగలరు. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతుల రూపములో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
తేది: 16/05/2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రాజీవ్ యువ వికాసానికి నో సిబిల్ స్కోర్



- స్పష్టతనిచ్చిన డిప్యూటీ సీఎం భట్టి
- మొదలైన యూనిట్ల మంజూరీ ప్రాసెస్
- తొలుత రూ.50 వేల నుండి లక్ష రుణాలు
- జూన్ 2న మంజూరీ పత్రాలు అందజేతకు ఛాన్స్
- జిల్లాలో మొత్తం దరఖాస్తులు: 39,921

**కోదాడ (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిరుద్యోగ యువత కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం మంజూరులో సిబిల్ స్కోర్ అవసరంలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారంగా ప్రకటించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు మంజూరు కావాలంటే సిబిల్ స్కోర్ ఉండాలనే నిబంధన పెట్టినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి లక్షల సంఖ్యలో దరఖాస్తు చేశారు.

**సిబిల్ స్కోర్ నిబంధనలేదు**

బ్యాంకుల నుండి స్వయం ఉపాధి కోసం రుణం పొందాలంటే సిబిల్ స్కోర్లు ఆధారపడి ఉంటుంది. సిబిల్ స్కోర్ ఎంత బాగుంటే రుణ మొత్తాన్ని నిర్ణయిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథంలో మాత్రం సిబిల్ స్కోర్తో పని లేదని డిప్యూటీ సీఎం తేల్చి చెప్పారు. బ్యాంకుల నిబంధనల ప్రకారం ఎవరైనా వ్యక్తి స్వయం ఉపాధి కోసం బ్యాంకు నుండి పొందే రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు ఆదాయ వనరులుండాలి. లబ్ధిదారుని బ్యాంకు ఖాతాల్లో ఆధారంగా లావాదేవీల సిబిల్ స్కోర్ నమోదవుతుంది. ఈ నిబంధనల ప్రకారం రాజీవ్ యువ వికాసం పథకాన్ని రుణాలు అమలు చేస్తే అర్హులైన యువతకు తీరని అన్యాయం చేకూరే ప్రమాదముంది. సోషల్ మీడియాలో సిబిల్ స్కోర్ తప్పని సరి ఉండాలని చర్చ జరిగింది. బ్యాంకర్లు రుణ మంజూరిని కేవలం సిబిల్ స్కోర్ ఆధారంగా నిర్ణయించే అవకాశముంది. దీంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరుత్సాహానికి గురైంది. ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయడంలో సిబిల్ స్కోర్తో ముడిపెట్టకుండా అందరికీ రుణాలివ్వాలని కోరుతున్నారు.

**నిరుద్యోగుల ఎదురు చూపు**


స్వయం ఉపాధి అవకాశాలకై ఇబ్బందులు పడే వాళ్ళు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద సబ్సిడీతో కూడిన రుణాలిస్తామని ప్రభుత్వం చెప్పింది. దీంతో మండలాలు, మున్సిపాలిటీల్లో ఎక్కువ మొత్తంలో దరఖాస్తు చేశారు. జిల్లాలో మొత్తం దరఖాస్తులు: 39,921.. జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణాల వారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు 39,921 దరఖాస్తులు వచ్చాయి.ఇందులో ఎస్సీ కార్పొరేషన్ కు 11,151 దరఖాస్తులు రాగా ఎస్టీ కార్పొరేషన్ కు 5,666, బీసీ కార్పొరేషన్ కు 19,758, ఈబీసీ కు 1,173, మైనార్టీ కార్పొరేషన్ కు 2,118, క్రిస్టియన్ ల నుంచి 55 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం గా 39,921 దరఖాస్తులు రావడం జరిగింది. కాగా సూర్యాపేట అర్బన్ నుండి 4,066 దరఖాస్తులు వచ్చాయి.ఇందులో ఎస్సీ 889, ఎస్టీ 291, బీసీ 2277, ఈబీసీ 156, మైనార్టీ 449, క్రిస్టియన్ 4 దరఖాస్తులు వచ్చాయి.ఒక్క యూనిట్ కోసం ముగ్గురు నిరుద్యోగులు పోటీ పడుతున్నారు.

**లక్ష లోపు యూనిట్లకు మొదటి ఛాన్స్**

రాజీవ్ యువ వికాసం పథకంలో స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వయం ఉపాధి కోసం రూ.50 వేలు, రూ.1 లక్ష, రూ.2 లక్షలు, రూ.4 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో యువత దరఖాస్తు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బట్టి మొదటగా రూ.50 వేల నుండి రూ.1 లక్ష రుణం కోసం దరఖాస్తు చేసిన వారందరికీ రుణాలు మంజూరు చేసే అవకాశముంది. చిన్న రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుందంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ప్రతి ఏటా అమలు చేయాల్సిన యాక్షన్ ప్లాన్ ను రద్దు చేసిన ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరిట సబ్సిడీ రుణాలివ్వాలని ప్లాన్ చేస్తుంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉంది. అప్పటి వరకు లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేసి రుణం ఇవ్వాలని చూస్తుంది.

### ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి

**- బిసి ఉద్యమ నేత ,పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



రాజీవ్ యువ వికాసం పథకం పేరిట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరికీ రుణాలివ్వాలి. ఆయా మండలాలు, పట్టణాల్లో యువత పెత్త ఎద్దున దరఖాస్తు చేశారు. దరఖాస్తు చేసిన వాళ్లందరికి రుణాలివ్వాలి. సిబిల్ స్కోర్ ఇతర నిబంధనలు పెట్టి రుణం పొందకుండా చేయొద్దు. బ్యాంకర్లు సైతం చాలా చోట్ల సిబిల్ స్కోర్ పేరిట రుణం తిరిగి చెల్లించే ఆర్థిక వనరులున్న వాళ్లకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లు భావిస్తున్నారు. ఎలాంటి షరతులు విధించకుండా అందరికీ రుణాలివ్వాలి.

# వినియోగంలో లేని కూరగాయల మార్కెట్

- లక్షలు వెచ్చించిన.. నెరవేరని లక్ష్యం
- నిధుల మంజూరుపై అవగాహన లేని అధికారులు
- అధికారుల అలసత్వంతో ప్రజలకు తప్పని తిప్పలు



**వనపర్తి ప్రతినిధి, మే 15 (నినాదం న్యూస్) :** అధికారుల అలసత్వం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఎన్నో ఏళ్లుగా మార్కెట్ వినియోగంలోకి తెస్తారని పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగిలింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో కందకం దగ్గర కూరగాయల మార్కెట్ ను నిర్మించారు. 14వ ఫైనాన్స్ క్రింద 2016 సంవత్సరంలో రూ.65 లక్షలు ప్రభుత్వం కూరగాయల మార్కెట్ కోసం నిధులు మంజూరు చేసింది. ఇక్కడ పెద్ద కందకం ఉండడంతో చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు మురుగునీరు, కంప చెట్లు ఉండటంతో దోమలు, విషసర్పాల బారిన పడి ఇబ్బందులు పడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇక్కడ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని, పట్టణానికి మధ్యలో మార్కెట్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని నిర్ణయం తీసుకున్నారు. దీంతో కూరగాయల మార్కెట్ కు నిధులు మంజూరు చేశారు. మార్కెట్ నిర్మాణం పనులు పూర్తయి సంవత్సరాలు గడిచిన వినియోగంలోకి తేవడంలో మునిసిపల్ అధికారులు విఫలం చెందారనే విమర్శలు ఉన్నాయి.





ఈ మార్కెట్ తో పాటు అదనంగా పక్కనే మరో కూరగాయల మార్కెట్ ను నిర్మించాలని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 29.03. 2018 లో రూ.5 కోట్లు మంజూరు చేశారు. ఈ మార్కెట్ కు కందకం పూడ్చి సీసీ బెడ్డు వేసి పిల్లర్ల వరకు ఎత్తి సదరు కాంట్రాక్టర్ పనులు ఆపేశాడు. ఆ కాంట్రాక్టర్ కు రూ.67 లక్షల 37 వేల బిల్లు మంజూరు చేశారని తెలిసింది. ఈ మార్కెట్ పనులు చేసిన కాంట్రాక్టర్ కు సక్రమంగా బిల్లుల చెల్లింపులు లేకపోవడంతో మధ్యలోనే పనులు ఆపేశారని తెలుస్తుంది. అందరికీ అందుబాటులో మార్కెట్లు నిర్మించడం ఎంతో ఉపయోగం కానీ వాటిని పూర్తి చేయడం, వినియోగంలోకి తేవడం అధికారుల బాధ్యత..మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే నిర్మాణం చేసిన మార్కెట్లను వినియోగంలోకి తేవడంలో పూర్తిగా విఫలం చెందారనే విమర్శలు వస్తున్నాయి. కూరగాయల మార్కెట్ల కోసం లక్షలు వెచ్చించిన ప్రభుత్వ లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టణంలో నిర్మించిన సమీకృత మార్కెట్, కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, వే సైడ్ మార్కెట్లపై నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిర్మాణం పనులు చేయించడంలో ఉన్న శ్రద్ధ వినియోగంలోకి తేవడంలో మున్సిపల్ అధికారులకు లేదని ఆరోపణలు వస్తున్నాయి.

**నిధుల మంజూరుపై అవగాహన లేని అధికారులు**



గాంధీ చౌక్ లోని కందకం వద్ద నిర్మించిన కూరగాయల మార్కెట్ అదనంగా మరొక మార్కెట్ నిర్మాణాల కోసం ప్రభుత్వం ఎన్ని నిధులు మంజూరు చేసిందో మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులకు అవగాహన లేదని తెలుస్తుంది. ఈ మార్కెట్ల నిర్మాణం కోసం ఎన్ని నిధులు మంజూరయ్యాయి..ఎన్ని ఖర్చు చేశారు..ఎందుకు పనులు నిలిపివేశారు.. నిర్మాణం పూర్తయిన మార్కెట్లను ఎందుకు వినియోగంలోకి తీసుకు రావడం లేదని మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను అడిగితే నాకేం తెలవదు..నేను కొత్తగా వచ్చా.. నాకు పనులు ఉన్నాయి బిజీగా ఉన్న.. ఆ వివరాలు ఏఈలను అడగండి అంటూ దాటవేసే ధోరణిలో నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఈ మార్కెట్ కు వెచ్చించిన నిధులు, ఖర్చు చేసిన నిధులపై ఏఈలకు కూడా స్పష్టమైన అవగాహనలేదని తెలుస్తుంది. పట్టణ ప్రజలు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో తమ పనుల కోసం వెళితే డిఈ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం, వచ్చిన వారికి పని చేసి పెట్టడం, సమస్య పరిష్కరించడంలో విఫలం చెందారనే ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టాలని, పనుల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు

# ఖమ్మం మాస్టర్ ప్లాన్ త్వరలో ఆమోదం

- 20వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, మే15(నినాదం న్యూస్):** నగరం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేసి ప్రభుత్వంచే ఆమోదింప చేసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో టి.యు.ఎఫ్.ఐ. డి.సి. నిధులు 72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి రెవెన్యూ సంబంధించిన భూ సమస్యల అంశాలను అదనపు కలెక్టర్, మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను కమీషనర్ బాధ్యత తీసుకొని పరిష్కరించాలని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ త్వరలోనే ఆమోదించడం జరుగుతుందని, ఫైనల్ చేసే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదిస్తామని అన్నారు. ఖమ్మం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత పెండింగ్ భవన నిర్మాణాలు అనుమతులు త్వరగా జారీ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని, వచ్చే వారం నాటికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం పట్టాలు సంబంధించి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రత్యేక రెవెన్యూ క్యాంపెయిన్ నిర్వహించి అర్హులకు ఇంటి పట్టాలు, హౌస్ నెంబర్ కేటాయిస్తామని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు కూడా కోర్టు ఆదేశాల ప్రకారం ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందిందని, రేపటి వరకు దానిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, స్థానిక కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE
**HINDUJA HOUSING FINANCE LIMITED**
నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinanace.com
అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

**ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం- IV-A) (రూల్ 8 (6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271, నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిల మొత్తం రూ.40,07,916/- రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 13-జూన్-2025 -1100 గంటలు -1400 గంటలు. బయానా చివరి తేదీ: 14-జూన్-2025న మ. 3 గం.ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 16-జూన్-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

**1** LAN: AP/HDB/LBNG/A000000258. 1. శైలజ కన్నం 2. సతీష్ కుమార్ కన్నం. ఇరువురి నివాసం: ఇంటి నెం- 3-12-121/ఎ, గణేష్ నగర్, రామంతపూర్, హైదరాబాద్ తెలంగాణ 500013 — రిజర్వ్ ధర రూ.36,11,000/-
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 20/09/2024 & రూ.31,53,654/- 07/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ.31,92,904/- — స్వాధీనత తేదీ 13/12/2024 — బయానా (ఇఎండి): రూ.3,61,100/-
స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా, అంబర్‌పేట్, తిరుమల నగర్ వద్ద ఉన్న ఆవరణ నెం. 2-3-64/హెచ్/జి1లో నిర్మించబడి ఉంది "గోపతి అపార్ట్‌మెంట్స్"గా పిలువబడే కాంప్లెక్స్‌లోని 220 చ.గ.లలో 30.00 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు కామన్ ఏరియాలతో కలుపుకొని 1120 చ.అ.ల సూపర్ బిల్ట్‌అప్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నంబర్ 1 యావదాస్తి. ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి. ఆస్తికి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: 20' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నంబర్ 1 (గ్రౌండ్ ఫ్లోర్) కోసం సరిహద్దులు ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పార్కింగ్ స్థలం, పశ్చిమం: ఓపెన్ స్పేస్.

**2** LAN: AP/HDB/MBNR/A000000802. 1. బాలయ్య మద్దెలబండ 2. సరిత మద్దెలబండ. నివాసం: ఇం.నెం. 2-49, లింగోటం గ్రామం, అచ్చంపేట్ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509375. — రిజర్వ్ ధర రూ.32,66,000/-
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 16/11/2024 & రూ.23,02,610/- 07/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ.25,54,352/- — స్వాధీనత తేదీ 28/04/2025 — బయానా (ఇఎండి): రూ.3,26,600/-
స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట గ్రామం & మండలం పరిధిలో ఉన్న సర్వే నెం. 291/ఎ1, 291/ఎ2లోని 180 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం.37లోని ఇంటి యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.36, దక్షిణం: 20 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.32, పశ్చిమం: 20 అడుగుల రోడ్డు.

**3** LAN: AP/HDB/LBNG/A000000131. 1. దేవిడ్‌రాజ్ కోలాటి 2. విజయ కోలాటి, నివాసం: ఇం.నెం. 1-24, సర్వే నెం. 117/ఎ, దూలపల్లి, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500 014. — రిజర్వ్ ధర రూ.66,40,500/-
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 23/08/2024 & రూ.32,39,840/- 07/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ.34,03,434/- — స్వాధీనత తేదీ 21/1/2025 — బయానా (ఇఎండి): రూ.6,64,050/-
స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మండలం, కొంపల్లి మున్సిపాలిటీ, దూలపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 117/ఎలోని 1400 చ.అ.ల ఆర్‌సిసి మొత్తం ఏరియాలో గ్రౌండ్ ఫ్లోర్ 700 చ.అ.లు మరియు మొదటి అంతస్తు 700 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 103 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 1-24 (పిటిఐఎన్ నెం. 1265100064) గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఇంటి సరిహద్దులు ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇంటి నెం. 1-25, తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఇంటి నెం.1-23.

**4** LAN: AP/HDB/MBNR/A000000023. 1. బందారి సుజలత, భర్త మహేందర్ కుమార్, 2. బందారి మహేందర్ కుమార్, తండ్రి సత్యనారాయణ, నివాసం: ఇం.నెం. 23-6-188, హరిబౌలి, శాలిబండ, హైదరాబాద్-500 065. — రిజర్వ్ ధర రూ.35,90,000/-
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 13/08/2021 & రూ.26,12,951/- 07/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ.33,10,520/- — స్వాధీనత తేదీ 18/1/2025 — బయానా (ఇఎండి): రూ.3,59,000/-
స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, ఊటపల్లి గ్రామం, హనుమాన్ నగర్ వద్ద ఉన్న ఆర్‌సిసి ద్వారా కవర్ చేయబడి ఉండి మొత్తం 3456 చ.అ.లలో రెండవ అంతస్తు పై 1242 చ.అ.ల స్లాబ్ లెవెల్ ఏరియా వరకు సగం పూర్తి అయి ఉండి మరియు మొదటి అంతస్తులో 1242 చ.అ.ల కట్టుబడి ప్రదేశము, గ్రౌండ్ ఫ్లోర్‌లో 972 చ.అ.ల కట్టుబడి ప్రదేశము కలిగిన 200 చ.గ.లు లేదా 167.36 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.49లోని ఇంటి నెం. 2-23 యావదాస్తి. సరిహద్దులు: ఇంటి సరిహద్దులు ఉత్తరం: అచ్చమ్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: బి. కుమార్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు.

**5** LAN: AP/HDB/LBNG/A000000301. 1. శ్రీ వెంకట కృష్ణ ప్రసాద్ చిలివెల్లి 2. శ్రీమతి వనజ చిలివెల్లి 3. శ్రీ చిలివెల్లి రామ శర్మ. నివాసం: ఇం.నెం. 9-103 & 9-104, నందిగామ, కొత్తూరు మండలం, రంగారెడ్డి, తెలంగాణ-509228. — రిజర్వ్ ధర రూ. 1,66,70,000/-
డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 18/09/2024 & రూ.20,23,777/- 07/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ.33,10,520/- — స్వాధీనత తేదీ 17/12/2024 — బయానా (ఇఎండి): రూ.16,67,000/-
స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా, కొత్తూర్ మండలం, నందిగామ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా, నందిగామ మండలం, చాకలిదానిగుట్ట తాండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెం. 1950లోని మొతత&ం 900 చ.గ.ల విస్తీర్ణములో 403 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.10 & 497 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.11 పై నిర్మించబడి ఉండి గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు కట్టుబడి ప్రదేశం 2850 చ.అ.ల ఏరియా కలిగిన ఇంటి నెం. 9-103 & 9-104 (కొత్తది) మరియు పాత ఇల్లు నెం. 8-74 యావదాస్తి. సరిహద్దులు: ఇంటి సరిహద్దులు ఉత్తరం: 16' రోడ్డు, దక్షిణం: భూమి నారాయణ రెడ్డికి చెందినది, తూర్పు: రైల్వే ట్రాక్, పశ్చిమం: 16' వెడల్పు రోడ్డు.

చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు హైదరాబాద్ వద్ద చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను.

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:-1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి బాధ్యత [illegible] ... బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు చేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్ పేరున అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ కొరకు వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఖర్చులు మరియు ఇతర అనుషంగిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుది, కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారిని సంప్రదించండి: రాఘవ రెడ్డి (RLM) సెల్ నెం. 97012926791. 25. ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.
ప్రదేశం: తెలంగాణ, తేదీ: 16.05.2025. సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

केनरा बैंक **కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ Syndicate
బోరబండ బ్రాంచ్: డి.నెం. 8-3-167/1, ప్లాట్ నెం. 1, విశ్వ హైట్, కళ్యాణ్ నగర వెంచర్-3, బోరబండ, హైదరాబాద్-500018, తెలంగాణ. సెల్: 9177704554

**లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు**

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పలుమార్లు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరువబడును.


| క్ర.సం. | బ్రాంచ్‌పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెం. | లాకర్ అద్దె బకాయిలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|
| 1 | బోరబండ | 17 123000011387 | 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో గల లాకర్ బకాయిలు రూ. 7316.00 | చిట్టిమిల్ల రామ్ రెడ్డి 13 9 1 ఎ 59 న్యూ రామా రావు నగర్ బోరబండ 500018 |
| 2 | బోరబండ | 24 30446010002299 | 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో గల లాకర్ బకాయిలు రూ. 2571/- | ఎన్. పాప సునీత తండ్రి ఎన్. వీరభద్ర రావు, బాల్ ఆస్పెన్ టవర్స్ స్పెన్సర్ టవర్స్ సికింద్రాబాద్ |
| 3 | బోరబండ | 77 30446010002434 | 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో గల లాకర్ బకాయిలు రూ. 5039.71 | పాముజాల కల్పన భర్త పి. కిషోర్, ఇ.నెం. 13-1-184/4 ఫ్లాట్ నెం. 77 స్నేహపురి కాలనీ బోరబండ 500018 |
| 4 | బోరబండ | 83 30446010002265 | 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో గల లాకర్ బకాయిలు రూ. 1708 | సత్యనారాయణ ఎం ప్లాట్ నెం 80 ప్రభాత్ నగర్ బోరబండ హైదరాబాద్ 500018 |
| 5 | బోరబండ | 197 30446010000782 | 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో గల లాకర్ బకాయిలు రూ. 12036/- | తులసీరామ్ ఎం తండ్రి ఎం హరియా 8-4-369/303 బంజారా నగర్ బోరబండ-500018 |
| 6 | బోరబండ | 333 | 3 సంవత్సరముల నుండి పెండింగ్‌లో గల లాకర్ బకాయిలు రూ. 2595.42 | షౌరీ కన్‌స్ట్రక్షన్స్ ఫ్లాట్ నెం 57 దివ్య మ్యాన్షన్, కళ్యాణ్ నగర్ ఫేజ్ -3 హైదరాబాద్ 500018 |

తేది: 15.05.2025, ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరాబ్యాంక్

# జులై 15 కల్లా గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి చేయండి

- ఇప్పటికే 80 శాతానికి పైగా పనులు పూర్తి
- క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి
- సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సత్తుపల్లి మే 15 (నినాదం న్యూస్) :** జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3 ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై 15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ప్యాజేజి-1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు. ప్యాకేజి-2 క్రింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు. ప్యాకేజి-3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్ విషయమై ప్రతిపాదనలు సమర్పించి, మంజూరు చేయిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంత మంత వ్యవసాయ ప్రాంతం కావున, సర్వీస్ రోడ్ చాలా అవసరమని మంత్రి అన్నారు.

**సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు...**

గ్రీన్ ఫీల్డ్ హైవే లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు ఉన్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలోని నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే లో 3 ఎక్జిట్లు లేవని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు.యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడిరది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న

సంపాదకీయం



లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడిరది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ  సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండిరది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడిరది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇకెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, అర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచిది.  అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది.

## కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు

### ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి - మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ, (నినాదం):** సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశించింది.ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండని ఆగ్రహం వ్యక్తంచేసింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా ఆయన తీరును తప్పుపట్టింది. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడిరచిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిరచింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది.  మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.





# ట్రంప్ వ్యాఖ్యలను పట్టించుకోవద్దు

### అన్నీ తన ఘనతే అని చాటుకునే రకం - మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన వ్యాఖ్యలు


వాషింగ్టన్:  అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశానికి చెందిన మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన కామెంట్లు చేశారు. ట్రంప్ ఓ కామెడీ పీస్ అని, భారతీయులు అతడ్ని పట్టించు కోవాల్సిన పని లేదని అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ఆపింది తానేనని ట్రంప్ ప్రచారం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. భారత్, పాకిస్తాన్‌లు కలిసి భోజనం కూడా చేయాలని ట్రంప్ అన్నారు. ట్రంప్ ప్రచారంపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ మాట్లాడుతూ..  ప్రతీ దానికి తానే కారణమని ట్రంప్ గొప్పలు చెప్పుకుం టూ ఉంటాడు. మీరు గనుక ట్రంప్‌ను అడిగితే.. ఒంటి చేత్తో వరల్డ్ కప్ సాధించానంటాడు. ఇంటర్‌నెట్‌ను కనిపెట్టింది తానేనంటాడు. క్యాన్సర్‌ను నయం చేసింది కూడా తానేనంటాడు. ఈ విషయంలో భారతీయులది కూడా అమెరికన్ల పరిస్థితే. భారతీయులు ట్రంప్ మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. పాకిస్తాన్ మీద కూడా ఆయన దారుణమైన కామెంట్లు చేశారు. పాకిస్తాన్‌ను కుక్కతో పోల్చారు. ఇండియా దెబ్బకు పాకిస్తాన్ తోక ముడిచిన కుక్కలా పారిపోయిందని అన్నారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ఆగిపోవటంలో తన పాత్ర ఎంతో ఉందని డొనాల్డ్ ట్రంప్ ప్రతీ చోటా చెప్పుకుని తిరుగుతున్నారు. వీలు చిక్కినప్పుడల్లా యుద్ధం గురించే మాట్లాడు తున్నారని మండిపడ్డారు. మేము అణుయుద్ధాన్ని ఆపాము. లేదంటే అదో దారుణమైన అణు యుద్ధం అయి ఉండేది. యుద్ధం కారణంగా లక్షల మంది ప్రాణాలు పోయి ఉండేవి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబిన్‌లకు నా కృతజ్ఞతలు. గత శనివారం నా కారణంగానే రెండు దేశాల మధ్య యుద్ధం వెంటనే ఆగిపోయింది. రెండు దేశాల దగ్గర చాలా అణు బాంబులు ఉన్నాయి. రెండు దేశాలు యుద్ధం ఆపడానికి మేము ఎంతో సాయం చేశాము. వ్యాపార పరంగా కూడా సాయం చేస్తున్నాము. యుద్ధం ఆపితేనే వ్యాపారం చేస్తామని చెప్పాము. లేదంటే వ్యాపారం చేయము అని స్పష్టం చేశామని అన్నారు. అంతర్జాతీయంగా ఎవరి ప్రయోజనాలు వారికి ఉంటాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా ఉభయ దేశాలూ నష్టపోయాయి. రష్యాకు తిరుగులేని సైనిక శక్తి, ఆయుధ సంపద ఉన్నప్పటికీ... పశ్చిమ దేశాలు, ముఖ్యంగా అమెరికా అండతో ఉక్రెయిన్ ఎదురొడ్డి నిలబడగలుగుతోంది. రష్యాతో తలపడటానికి అవసరమైన సహాయం కోసం ఉక్రెయిన్ తమ దేశంలోని సహజ వనరులు, ముఖ్యంగా ఖనిజ సంపదపై హక్కులను అమెరికాకు ధారాదత్తం చేయాల్సి వచ్చింది. మరోవైపు రష్యా కూడా పూర్వం ఉన్నట్టుగా ఆర్థికంగా పటిష్ఠంగా లేదు. ఈ క్రమంలో రూబిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇంటర్నెట్ కనిపెట్టడం నుంచి క్యాన్సర్‌ను నయం చేసేవరకు అన్నింటికీ క్రెడిట్ తీసుకోవడం ట్రంప్‌నకు అలవాటేనని రూబిన్ ఎద్దేవా చేశారు. డొనాల్డ్ ట్రంప్ ప్రతిదానికీ క్రెడిట్ పొందేందుకు ఇష్టపడతారు. మీరు ఆయన్ను అడిగితే.. ప్రపంచ కప్‌ను గెలుచుకున్నానని, ఇంటర్నెట్ కనుగొన్నానని, క్యాన్సర్‌ను నయం చేశానని చెప్పుకుంటారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో కూడా ఆయన అదే చేస్తున్నారు. ఈ విషయంలో అమెరికన్లలాగానే భారతీయులు ఆయన మాటలు పట్టించుకోవద్దు' అని రూబిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్- పాక్‌ల మధ్య వివాదం తలెత్తినప్పుడల్లా అమెరికా తెరవెనుక మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఇరుదేశాల మధ్య శాంతి పక్రియలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు పాలుపంచుకున్నారని కొనియాడారు.



# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీస్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూ ఢిల్లీ, (నినాదం):**
బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా  శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శుత్రవులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు.  జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. -టె-ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు-పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్  ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.   అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.



# అలుపెరుగని కమ్యూనిస్టు పోరాట యోధుడు మృత్యుం జయుడు

యజుర్వేద శాఖీయులు అయిన పేరేప వంశజులు శ్రీకాకుళానికి ఇరవై కిలోమీటర్ల దూరంలోని పేరేప గ్రామ పరిసరాలలో పురోహితులుగా కాక, దేవాలయ ప్రతిష్ఠలు, కళ్యాణాలు చేయించే వేద పండితులుగా పేరెన్నిక గన్నారు. అలాంటి సనాతన వైదిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, పక్కా కమ్యూనిస్టుగా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పేరేప మృత్యుంజయుడు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆ త్యాగమూర్తి వర్ధంతి సందర్భంగా, లభ్యం అవుతున్న సమాచారం ఆధారంగా గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. పేరేప మృత్యుంజయుడు (అక్టోబర్ 5, 1914 - మే 16, 1950) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో పేరేప వెంకట సుబ్బయ్య, మహా లక్ష్మి లకు 1914, అక్టోబర్ 5 న జన్మించారు. ఆచంటలో మాధ్యమిక పాఠశాల చదువయ్యాక ధవళేశ్వరం వెళ్లి మేనమామ మొక్కపాటి శేషయ్య  ఇంట్లో ఉంటూ రాజమండ్రి ప్రభుత్వ మోడల్ సెకండరీ స్కూలులో చదివి, చదువయ్యాక (1933- 34లో) పి.డబ్ల్యు.డిలో రోజు కూలికి మేస్త్రీగా పని చేశారు.1925 ప్రాంతంలో భానుమతి (1917)ని వివాహ మాడారు. 1936 లో నెక్కంటి నరసింహారావు, మీరా లతో పాటు కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. బస్సు డ్రైవరుగా పనిచేస్తున్న మీరాతో పాటు బస్సు కార్మికులను సంఘటిత పరచే కార్యక్రమం చేపట్టారు.1941-42 ప్రాంతంలో యంవియన్ కపర్దీని కూడా మోటారు కార్మిక సంఘ నిర్మాణంలో పాల్గొనేందుకు ప్రోత్సహించారు.1937-39 కాలంలో కాళీపట్నం రైతుల పోరాటానికి నాయకత్వం వహించిన అల్లూరి సత్య నారాయణ రాజు, ఉద్దరాజు రామం లతో కలిశారు. 1940-42 కాలంలో చినమల్లం గ్రామం వద్ద 60- 70 మంది పార్టీ కార్యకర్తలకు మృత్యుం జయుడు ప్రిన్సిపాలుగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో సైద్ధాంతిక శిక్షణతో బాటు,  ఇందుకూరి సుబ్బరాజు ఆధ్వర్యంలో కొంత మిలటరీ శిక్షణ కూడా యిచ్చారు. మృత్యుం జయుడు...వ్యవసాయ కూలీలతో ఆచంట నుంచి నరసాపురం తహశీల్దారు కార్యాలయానికి 1940లో ఆకలి యాత్ర నిర్వహించారు. 1940-42 మధ్య కొంత కాలం ఆయన జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఏలూరులో జిల్లా పోలీసు స్పెషల్ బ్రాంచి వారు ఆయనను అరెస్టు చేసి, స్థానిక జిల్లా సబ్ జైలులో 15 రోజులు రిమాండులో వుంచారు. 1944 - 45లో జైలు నుంచి విడుదల అయినాక పాలకొల్లులో కాపురం పెట్టారు. నరసాపురం తాలూకా పార్టీ  కార్యదర్శిగా వుంటూ, జిల్లా ప్రజా నాట్య మండలి ఆర్గనైజరుగా ఉన్నారు. అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామ మూర్తి, చలం మొదలగు కళాకారులను ప్రజానాట్య మండలిలోకి తెచ్చింది మృత్యుంజయుడే. నెక్కల పూడి సుబ్బాయమ్మ గారితో కలిసి అన్నా చెల్లెలు పాట (బెంగాలులో కరువు) వేదికల మీద పాడే వారు. చావుకు వెరవ కురా అన్న పాట తరచు ఒంటరిగా కూడా పాడుకొం టుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ తదితరులు చెపుతుండే వారు. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య లతో పాటు, ప్రత్యేకంగా తెలంగాణ పోరాటానికి సహాయం కూడ గట్టడానికి పి.సి.జోషి, పుచ్చలపల్లి సుందరయ్యలు వచ్చి ఆయనతో చర్చలు జరిపారు. మృత్యుంజయుడు నరసాపురం తాలూకా పార్టీ కార్యదర్శిగా, జిల్లా ప్రజానాట్య మండలి ఆర్గనైజరుగా వున్నారు. రెండవ ప్రపంచ యుద్ధపు చివరి రోజుల్లో బెంగాల్ లో భీకరమైన కరువు, తెలంగాణ రైతాంగ పోరాటం నేపథ్యంలో నిత్యావసర వస్తువుల కటకట, దొంగ నిల్వలు, దొంగ రవాణా నివారణకు కృషి చేస్తూ, ఆకలి యాత్రలు నిర్వహించారు. బెంగాలు కరువు, తెలంగాణ పోరాటం గురించి అల్లు రామలింగయ్య, పినిశెట్టి శ్రీరామమూర్తి, చలం మొదలగు కళాకారులతో కలిసి, ప్రజానాట్య మండలి ప్రదర్శనలు ఇచ్చేవారు. నెక్కల పూడి సుబ్బాయమ్మతో కలిసి "అన్నా చెల్లెలు" పాట (బెంగాలులో కరువుకు సం బంధించి) వేదికల మీద పాడే వారు. "చావుకు వెరవ కురా" అన్న పాట వేదికల నుంచి గంభీర స్వరంతో పాడడమే కాక, తరచు ఒంటరిగా కూడా పాడుకొంటుండే వారని చంద్ర సావిత్రమ్మ, కొండేపూడి రాధ చెప్పేవారు. నిజంగా జీవితంలో కూడా ఆయన "చావుకి వెరవని" వ్యక్తి.  1945-46లో పాల కొల్లులో మునిసిపల్ కార్మికుల సమ్మె జయప్రదంగా జరగతంలో ఆయన పాత్ర ఉంది. 1946లోనే సాధారణ ఎన్నికలు జరిగిన క్రమంలో, పార్టీ అభ్యర్థి తరపున పోలింగు ఏజెంటుగా మోటారు సైకిలు మీద నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం అంతా తిరిగారు.  భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, వావిలాల గోపాల కృష్ణయ్య తెలంగాణ పోరాటానికి సహాయం కూడగట్టడానికి వెళ్ళిన సందరంగంలో పెద్ద బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత, పి.సి.జోషి, పి.సుందరయ్యలు ప్రత్యేకంగా ఆయనతో చర్చలు జరిపారు. అంతకుముందు "ప్రజాశక్తి" వార పత్రిక, ద్వైవార పత్రికానున్న సందర్భంగా విరాళాలకి ప్రకటన వచ్చింది. ఆయన తనకి పెళ్లికి అత్తవారిచ్చిన వెండి మరచెంబు, కంచం అమ్మి పంపించారు.  1946లోనే మళ్లీ రహస్య జీవితం మొదలయింది. 1948లో గాంధీజీ హత్య తర్వాత మళ్లీ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం జరిగింది. విజయవాడలో కమ్యూనిస్టు, ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల మధ్య ఘర్షణలు జరగగా, అరెస్టు అయి కైకలూరు సబ్ జైలులో దాదాపు 3 నెలలున్నాక తప్పించుకొని మళ్ళీ రహస్య జీవితంలోకి వెళ్ళారు. 1948లో పోలీసు చర్య తర్వాత తెలంగాణ లోనే కాక వెన్నుదన్నుగా వున్న కోస్తా ఆంధ్ర జిల్లాలలోనూ కమ్యూనిస్టు శ్రేణులు ఆత్మరక్షణ చేసుకొనే స్థితిలో పడ్డాయి. పార్టీ ఆదేశం ప్రకారం కామ్రేడ్స్ ఇతర ప్రాంతాలకి తరలి వెళ్ళారు. మృత్యుంజయుడు, సంకు అప్పారావు, మరి కొందరు,  ఒరిస్సా వెళ్లేందుకు రాజమండ్రిలో ఒక రహస్య స్థావరానికి చేరారు. ఇంతలో స్థావరం యిచ్చిన వ్యక్తి ప్రభుత్వం యిచ్చే పారితోషికానికి ఆశపడి పోలీసులకి ఆచూకీ యిచ్చాడు. సుందరయ్య 'వీర తెలంగాణ విప్లవ పోరాటం- గుణపాఠాలు" ప్రకారం మిగతా వారిని పంపించి ఆయన ఖమ్మం ప్రాంతంలో పోరాట శ్రేణుల్లో చేరవలసి వచ్చింది. పట్టుబడిన వారందరూ చిత్ర హింసలకి గురయ్యారు. మృత్యుం జయుడు పట్టుబడిన కబురు తెలిసి అందరూ స్థావరం మార్చుకున్నారు."మా స్థావరం ఆయనకు తెలుసు, వచ్చి మమల్ని కలుసుకోవలసి వుంది. ఆయన ఆ బాధలు భరించినందువల్ల మేబతికిపోయాం" అని రాజేశ్వరరావు, సుందరయ్య చెప్పేవారు. 1950 మే 16 బొమ్మూ రు మొట్ట దగ్గర చనిపోయినట్లు పత్రికల సమాచారం ఇచ్చాయి. కాల్చిన యస్.ఐ తనికెల సుబ్బారావు రిటైరైన తర్వాత... ఫొటోగ్రాఫర్ భూషణ్‌ను కలిసి,  కానిస్టేబుళ్ళు మృత్యుంజయుని కాల్చడానికి నిరాకరించగా తాను కాల్చవలసి వచ్చిందని, ఆఖరి గుండు పేల్చే వరకూ ఆయన జయజయ నినాదాలు చేస్తూ నిలబడి వున్నారని చెప్పినట్లు సమాచారం. అప్పటి సహచరులు, కొరియరులు ఎందరో తమ పిల్లలకు మృత్యుం జయుడు అని పేరు పెట్టు కున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర రిక్షా కార్మికులు తమ కాలనీకి మృత్యుంజయ నగర్ అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపు రంలో "మృత్యుంజయ నగర్ కాలనీ", గ్రంథాలయం ఏర్పడ్డాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

# జీవితంలో మార్పుకు తొలిమెట్టు ఓర్పు

సమాజంలో ఉన్న ప్రతి మనిషి సంఘజీవి మాత్రమే కాదు. ఆశాజీవిగా కూడా తన జీవిత ప్రయాణాన్ని కొనసాగిస్తుంటాడు.తాను చేసే పనిలో ఎదుగుదలను, అభివృద్ధిని కోరుకోవడం మనిషి నైజం.మనిషి తన జీవిత కాలంలో చేసే ప్రతి వెనకాల ఒక గొప్ప స్థానాన్ని, స్థాయిని ఊహించుకుంటాడు. దాని అన్వేషణలో నిరంతరం పయనిస్తుంటాడు.మనిషి తన సామర్థ్యం, చదువు, తెలివి తేటలను ఇలా తనకున్న ఏదో ఒక విశిష్టమైన లక్ష్యాన్ని లేదా నైపుణ్యాన్ని ఆసరాగా చేసుకుని తన సమగ్ర అభివృద్ధికై అంచనాలు వేసుకుంటాడు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఒక గమ్యాన్ని నిర్ణయించుకుని జీవిత పోరాటం చేస్తుంటాడు. కాలంతో పాటు పోటీపడుతూ వెళ్లే క్రమంలో కొన్నిసార్లు ప్రతికూలతలు ఎదురవుతుంటాయి. మరికొన్నిసార్లు తీవ్రమైన మనోవేదనకు గురి చేసే పరిస్థితులు కూడా తారసపడతాయి. జీవితంలో ఎంతో తెలివిగా ఉన్నా ఎంతో విధేయతతో ప్రవర్తించిన కూడా విమర్శలు, అవమానాలు పలకరించడం చాలా సర్వసాధారణం. అలాంటప్పుడే మనిషికి కావలసిన గొప్ప వ్యక్తిత్వపు ఆయుధం ఓర్పు సాధారణంగా మనిషి జీవితంలో ఒక వ్యవహారంలో కానీ సంస్థలో కానీ బాధ్యతను కలిగి ఉంటాడు. కుటుంబంలో తనకంటూ ఒక స్థానాన్ని కలిగి ఎన్నో బాధ్యతల నడుమ  సతమతమవుతుంటాడు. మనిషి జీవిత ప్రయాణంలో ఎన్నో ఉద్రేకపూర్వకమైన సంఘటనలు సన్నివేశాలు మరియు అడ్డు అదుపు లేకుండా తప్పుగా మాట్లాడే వ్యక్తులు హేళన చేసే మనుషులు బాటసారులుగా పరిచయం అవుతుంటారు. అలాంటి సందర్భంలో ఓర్పు చాలా అవసరం ఒక సాధారణ మనిషిని సైతం మహనీయులుగా తీర్చిదిద్దడంలో ఓర్పు అనేది వజ్రాయుధం లాంటిది .ఓర్పు, సహనం కలిగిన వ్యక్తులు సమాజంలో ఉన్న చాలా మందికి చేతగాని వాళ్ళలా, సోమరులుగా కనిపిస్తారు.ఓర్పు కలిగిన వ్యక్తిని ఎందుకు పనికిరాని వాడిగా ముద్ర వేసి ప్రయత్నాలు చేసే అతి తెలివి కలవాళ్ళు కూడా చాలా మంది ఉంటారు. ఆవేశంతో, అనాలోచితంగా మాట్లాడడం వల్ల అజ్ఞానంతో క్షణికావేశంతో చేసే పనుల వల్ల ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. ఓర్పు లేక తొందరపాటు నిర్ణయాలతో కుటుంబ విలువలతో పాటు ఆత్మీయ అనుబంధాలు దెబ్బతింటున్నాయి.  నేటి సమాజంలో ప్రతి చిన్న విషయాన్ని లోతుగా ఆలోచిస్తూ ఆత్మనున్యత భావాల వైపుకి చాలా తొందరగా అడుగులేస్తూ మనోవేదనకు గురవుతున్నారు నేటి ఆధునిక యుగంలో ఏ పనైనా నిర్ణయించుకున్న సమయానికి కావాలనే పట్టుదలతో ముందుకెళ్తున్నారే తప్ప ఆ ప్రయత్నంలో ఎదురైన ప్రతికూలతలను అవరోధాలను తట్టుకోవడంలో విఫలమవుతున్నారు. ఓర్పు లేక మానసిక ఒత్తిడిలకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం.

# అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి

- ఆమె ముందుచూపుతో అనేక సంస్కరణలు చేపట్టారు
- నివాళి అర్పించిన దగ్గుబాటి పురంధేశ్వరి




మొదటి పేజీ తరువాయి...గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకల ఏర్పాటు-కు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు మీనాక్షి లేఖీ, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ..మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హోల్కర్ చట్టసవరణలు చేశారని గుర్తుచేశారు. భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దళితులకు భూములు కేటాయించటం వారికీ సంక్షేమం అందించటంలో అహల్య భాయి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1795వ సంవత్సరం ముందే ఇవన్నీ చేశారంటే అహల్య భాయికు ఎంత ముందు చూపు ఉందో అర్థమవుతుందని తెలిపారు. చేనేత రంగం వెనుకబడుతున్న పరిస్థితుల్లో మహేశ్వర్ అనే ప్రదేశంలో వారి ఉనికిని కాపాడారని అన్నారు. మహిళల్లో ధైర్యాన్ని అహల్య భాయి నింపారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అహల్య భాయి సేవా కార్యక్రమాల కోసం రాష్ట్ర ఖజానా నుంచి ఎప్పుడు ఒక్క రూపాయి తీసుకోలేదని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు మన దేశంలోని గుడులు గోపురాలపై దాడులు చేశాయని చెప్పారు. ఆలయాలను పరిరక్షించటానికి గర్భగుడి ఉండాలనే ఆలోచనలతో అహల్య భాయి నిర్మించారని అన్నారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకు ఎన్నో ఆలయాలను అహల్యభాయి నిర్మించారని చెప్పారు. మణికర్ణిక ఘాట్లు- వ్యాపారానికి ఉపయోగపడేలా ఒక ఆలోచనతో పరిపాలన ఉండేదని అన్నారు. ఇలాంటి చాలా గొప్ప నిర్ణయాలు ఆలోచనలతో అహల్య భాయి పాలన ఉండేదని చెప్పారు. ఇలాంటి వ్యక్తుల ఆలోచన ఆదర్శంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ఉద్ఘాటించారు. 11వ ఆర్థిక శక్తిగా ఉండే భారత్.. మోదీ హయాంలో 4వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని గుర్తుచేశారు. జపాన్ దేశం కంటే ఆర్థిక శక్తిగా ముందుండే రోజులు రాబోతున్నాయని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. అహల్య భాయి ఒక మహిళగా సమాజం కోసం ఎంతగానో కృషి చేశారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖీ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి లేఖీ మాట్లాడారు. 30సంవత్సరాల పరిపాలనలో అహల్య భాయి వినూత్న ఆలోచనలతో మహారాష్ట్రను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. పీశ్వాలకు ఉత్తర ప్రత్యుత్తరాలతో అహల్య భాయి చాతుర్యతను ప్రదర్శించారని చెప్పారు. మహిళ పీశ్వాలకు సైతం సమాధానం చెప్పి సమాజం కోసం అహల్య భాయి నిలబడ్డారని ఉద్ఘాటించారు. -ట్రైబల్ మహిళల అభ్యున్నతి కోసం అహల్య భాయి ఆలోచనలు చేశారని తెలిపారు. కాశీ, రామేశ్వరం, శ్రీశైలం లాంటి దేవాలయాల నిర్మాణాలను అహల్య భాయి చేపట్టారని గుర్తుచేశారు. అహల్య భాయి దూర దృష్టితోనే మందిరాల పున:నిర్మాణాలు చేపట్టారని మీనాక్షి లేఖీ పేర్కొన్నారు.

## రెండోరోజూ సిట్ ముందుకు ధనుంజయ్ రెడ్డి



విజయవాడ,మే15(నినాదం న్యూస్): ఏపీ లిక్కర్ స్కాం కేసులో ధనుంజయ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి రెండో రోజు గురువారం సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాంకు సంబంధించి ఇరువురిని సిట్ అధికారులు ప్రశ్నించారు. విచారణలో ఇద్దరిని వివిధ రూపాలలో సిట్ ప్రశ్నించింది. అయితే బుధవారం సరైన సమాధానాలు చెప్పకపోవడంతో గురువారం మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు ధనుంజయ్, కృష్ణ మోహన్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలను వేరు వేరుగా విచారించారు. అయితే మద్యం కుంభకో ణంలో తమ పాత్ర లేదని వారు చెబుతుండగా.. ప్రమేయం ఉన్నట్లు- ఆధారాలు ఉన్నాయని సిట్ అధికారుల మాటగా ఉంది..మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి సహా ఐదుగురిని అరెస్ట్ చేశారు. ముఖ్యంగా రెండు రోజుల క్రితం ఈ కేసులో ఏ33గా ఉన్న గోవిందప్ప బాలాజీని మైసూర్‌లో సిట్ అధికారులు అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలించి విచారించారు. గోవిందప్పకు ఈనెల 20 వరకు రిమాండ్ విధించడంతో వెంటనే జైలుకు తరలించారు. అంతేకాకుండా గోవిందప్ప రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడించింది సిట్. గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో బాలాజీ గోవిందప్ప కీలక పాత్ర పోషించారని, జగన్ కుటు-ంబానికి సన్నిహితంగా ఉండే వ్యక్తి కాబట్టే ఈ స్కాంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- రిమాండ్ రిపోర్టులో తెలిపారు. మద్యం కంపెనీల నుంచి వచ్చిన ముడుపులతో బాలాజీ వ్యక్తిగతంగా లబ్ధి పొందారని.. భారీగా స్థిరాస్తులు సంపాదించిన ట్లు సిట్ వెల్లడించింది. బాలాజీ గోవిం దప్పను కస్టడీకి ఇవ్వాలని కోర్టును సిట్ అభ్యర్థిం చింది. నిన్న గోవిందప్పను కోర్టులో హాజరుపరిచిన సమయంలోనే అనూహ్యంగా ధనుంజయ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి.. విచారణకు హాజరయ్యారు.

### అభ్యంతరకరంగా

## శ్రీవారి గోవింద నామాలు




తిరుమల,మే15(నినాదం న్యూస్): డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్రంలో శ్రీవారి గోవింద నామాలను అభ్యంతరక రంగా వాడారని టీటీడీ సభ్యులు, అధికారుల దృష్టికి రావడంతో వారు సీరియస్ అయ్యారు. శ్రీవారి గోవింద నామాలను అభ్యంతరకరంగా వాడుకున్న ఆ చిత్ర బృందంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్ర బృందానికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. శ్రీవారి గోవింద నామాలకు పెటెంట్ హక్కులు తీసుకునే విధంగా రాబోవు బోర్డు సమావేశంలో తీర్మానం చేస్తామని భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. స్వామి వారి గోవింద నామాలతో ర్యాప్ సాంగ్ చేయడం దారుణమని భానుప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. హిందూ భక్తుడిగా, బోర్డు సభ్యుడిగా ఆ చిత్ర బృందాన్ని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. దమ్ముంటే ఇప్పుడు తిరుమలకు రండి.. అలిపిరి వద్దే స్వామి వారీ భక్తులంటే ఏంటో గా ఆ చిత్ర బృందానికి చూపిస్తామని హెచ్చరించారు. తమిళనాడులోని భక్తులంతా ఆ చిత్ర బృందంపై దాడి చేయాలని అన్నారు. చిత్ర బృందం వెంటనే భక్తులకు క్షమాపణ చెప్పి..పాటను తొలగించాలని డిమాండ్ చేశారు. భక్తులకు క్షమాపణ చెప్పకుండా చిత్ర బృందంలోని ఎవరైనా తిరుమలకు వస్తే.. అలిపిరి వద్దే వారికి తగ్గిన బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. సెన్సార్ బోర్డుపై కూడా క్రిమినల్ కేసు పెడతానని భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.

# లభ్యం కాని మాజీమంత్రి కాకాణి ఆచూకీ

### రెండు నెలలుగా ముమ్మరంగా గాలింపు



నెల్లూరు,మే15(నినాదం న్యూస్): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు. క్వార్జ్ కేసులో రెండు నెలలుగా కాకాణి తప్పించుకుని తిరుగుతున్నారు. దీంతో హైదరాబాద్, బెంగళూర్‌లో నెల్లూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాకాణి బంధువుల ఇళ్లు, ఫాంహౌజ్‌లలో గాలిస్తున్నారు. మరోవైపు క్వార్జ్ కేసులో మరో 12 మందికి పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. క్వార్జ్ కేసులో మాజీ మంత్రి కాకాణి ఏ4గా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలో హైకోర్టును ఆశ్రయించి బెయిల్ పొందే ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. దాంతో రెండు నెలలుగా మాజీ మంత్రి పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. హైదరాబాద్‌లో కొద్దిరోజులు, బెంగళూర్‌లో కొన్నాళ్లు ఉంటూ పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. కనీసం ఇంట్లో వాళ్లకు కూడా వాట్సప్ కాల్ మాట్లాడనట్లు- సమాచారం. నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో రెండు పోలీసు బృందాలు బెంగళూరులో పెద్ద ఎత్తున్న విస్తృతంగా జల్లెడపడుతున్నాయి. రి-టైర్డ్ ఐఆర్ఎస్ అధికారికి సంబంధించిన ఇళ్లల్లోనే కొంతకాలం వరకు తలదాచుకున్నట్లు- సమాచారం. దీంతో పోలీసులు అక్కడ కూడా తనిఖీలు చేపట్టారు. బెంగళూరులోని కాకాణి స్నేహితులు, బంధువులకు సంబంధించిన ఇళ్లు, ఫాంహౌజ్‌లు, గెస్ట్‌హౌజ్‌లలో కూడా పోలీసులు జల్లెడపడుతున్నారు. కాకాణి కోసం గాలింపు ముమ్మరం చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో కూడా రెండు పోలీసు బృందాలు కాకాణి కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ సాగిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రజ అనే మహిళ అకౌంట్‌లోకి భారీ ఎత్తున కోట్లాది రూపాయలు ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు- గుర్తించారు. ఆమె ఇంటికి కూడా పోలీసులు వెళ్లి నోటీ-సులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె నోటీ-సులు తీసుకోకపోవడంతో ఇంటి గోడకు నోటీ-సులు అంటించారు. అలాగే ఈ కేసులో 12 మందిని పోలీసులు గుర్తించారు. అందులో కాకాణి అల్లుడు కూడా ఉన్నారు. వీరందరికీ నోటీ-సులు ఇచ్చేందుకు వెళ్లగా.. వారు లేకపోవడంతో ఇంటి గోడలకు నోటీ-సులు అంటించి వస్తున్నారు. రెండు మూడు సార్లు నోటీ-సులు ఇచ్చాక వారు స్పందించకపోతే వారందరినీ కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం క్వార్జ్ కేసు విచారణ చాలా వేగవంతంగా సాగుతోంది. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో పోలీసులు బృందాలు యాక్టివ్‌గా పనిచేస్తూ గతంలో కంటే కూడా గాలింపును ముమ్మరం చేశాయి. ఏ క్షణమైనా కాకాణి గోవర్ధన్‌ను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు- ప్రచారం జరుగుతోంది.

# విజయవాడ శ్మశానవాటిక కేసు

### 13మందిపై కేసు కొట్టివేత



విజయవాడ,మే15(నినాదం న్యూస్): విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసులు... స్మశాన వాటిక అభివృద్ధికై- శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం, తెలుగుదేశం కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసును విచారించి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గురువారం కేసును కొట్టివేస్తూ, 13 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న రేకుల షెడ్డు పునర్ నిర్మించాలని, దహన సంస్కారాలైనా సక్రమంగా జరుపుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ... 2022 సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. దహన సంస్కారాలు నిర్వహించే రేకుల షెడ్డు దెబ్బతిని రేకులన్నీ పోయాయి. వర్షంలోనే దహన సంస్కారాలు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడింది. దహన సంస్కారాలకు అటంకం కలుగుతున్నది. అనేక నెలలుగా విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినా ఆనాటి వైసిపి ప్రభుత్వం, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. గత్యంతరం లేక స్మశాన వాటిక వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, రాష్ట్ర కమిటీ- సభ్యుడు కాశీనాథ్, సెంట్రల్ సిటీ- నాయకులు రమణారావు, దుర్గారావు తదితరుల నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. నాటి వైసిపి ప్రభుత్వం స్మశాన వాటిక అభివృద్ధి చేయకపోగా, శాంతియుతంగా నిరసన తెలిపిన సిపిఎం, కార్యకర్తలపై అక్రమ కేసులు మోపింది. గత మూడు సంవత్సరాల నుండి 13 మంది నేతలు, కార్యకర్తలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. తెలుగుదేశం నేతలు ప్రత్యేకంగా ఆందోళన చేయగా వారిపై కూడా కేసు నమోదు చేశారు. సిపిఎం ఇతర సంఘాలు, పార్టీలు దశలవారీగా చేసినప్పటికీ ఆందోళన ఫలితంగా స్మశాన వాటిక అభివృద్ధి పనులు ఆలస్యంగా నైనా చేపట్టక తప్పలేదు. తెలుగుదేశం ప్రభుత్వం అక్రమ కేసులు రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దాదాపు 11 నెలలు గడిచినా ఏ కేసులు ఎత్తివేయలేదు. ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సూచనలతో న్యాయవాదులు సప్పా రమేష్, కొండలరావు, ప్రేమ న్యాయ సహాయం అందించారు. విచారణ జరిపిన విజయవాడ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నేడు కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. 13 మందిని నిర్దోషులుగా ప్రకటించారు.న్యాయ సహాయం అందించిన న్యాయవాదులకు నేతలు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు

మొదటి పేజీ తరువాయి... వైసీపీ గత 5 ఏళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, విశ్వసనీయత, ప్రజల కొనుగోళ్లు అన్ని బాగున్నాయి.. రాష్ట్రం అభివృద్ధి చెందింది.. కూటమి ఏడాది పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం తిరోగమనం దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు.. వైఎస్ జగన్ ను ఏ విధంగా ఇబ్బంది పెడదాం అనే ధ్యాస తప్ప ప్రభుత్వానికి ఏవిరీ లేదు.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏవిరీ లేదు.. ప్రజలు సూపర్ సిక్స్ హావిరీలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారని అంబటి అన్నారు.. వైఎస్ జగన్ మొదట బిజినెస్‌లో భాగంగా భారతి సిమెంట్ ను ప్రారంభించారు. లేని పోనీ కారణాలు చూపించి భారతి సిమెంట్ సంస్థ సెక్రెటరీ బాలాజీ గోవిందప్పను విజయవాడ జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఐజీ స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ విధంగా ఇండస్ట్రీ ప్రతినిధులను భయపెడితే ఏ విధంగా ఏపీకి పరిశ్రమలు వస్తాయి.? అని ప్రశ్నించారు.. రౌడీ మాములు ఇవ్వకపోతే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వమని కూటమి ప్రజా ప్రతినిధులు తెగేసి చెప్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రతినిధులు బరితెగించి మరి దోచుకుంటు-న్నారు. కప్పం కట్టలేదని పల్నాడు జిల్లాలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు సిమెంట్ కంపెనీలు మూసేయించాడు అని ఫైర్ అయ్యారు.. జాతీయ రహదారి కాంట్రాక్ట్ ల కోసం సీఎం రమేష్ , నారాయణరెడ్డి లాంటి పెద్ద పెద్ద నాయకులు కొట్టుకుంటున్నారు. దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసి, ఏడాది పాలన పూర్తి చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు- వేశామని బాధ పడుతున్నారు.. గత ఐదేళ్ల వైసీపీనే బాగుంది అని ప్రజలు చెప్పుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు.. ఇక, రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి రెవిన్యూ తగ్గిపోయిందన్న రాంబాబు.. మోసానికి మారుపేరు చంద్రబాబు. అసలు ఒక పథకం అమలు చేయడానికి ఎంత బడ్జెట్ కావాలి, విరీరు కేటాయిస్తుంది ఎంత..? అని ప్రశ్నించారు.. ప్రజలు మిమ్మల్ని ఎందుకు నమ్మాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు..


## వీరయ్య చౌదరి హంతకులకు కఠిన శిక్ష



### -కుటుంబ సభ్యులను పరామర్శించిన లోకేశ్

ఒంగోలు,మే15(నినాదం న్యూస్): ఇటీవల ఒంగోలులో దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు-అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు లోని మాజీ ఎంపీపీ నివాసానికి మంత్రి వెళ్లారు. వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటు-ంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ ఎంపీపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో వీరయ్య చౌదరి తనతో పాటు-అడుగులు వేశారని లోకేశ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన ఆయన దారుణహత్యకు గురవడం బాధాకరమని తెలిపారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. వీరయ్య చౌదరి కుటు-ంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటు-ందని భరోసా ఇచ్చారు. కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లోకేశ్ వెంట మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు.

# రెడ్ బుక్‌ను వదిలేది లేదు



అనంతపురం (నినాదం న్యూస్): గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సవిరీపంలోని రామరాజుపల్లిలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేష్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే కసితో పనిచేయాలి. బాబు సూపర్ - 6, బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ-లో పార్టీ తరపున పలు హావిరీలు ఇచ్చాం. ఒక్కొక్కటిగా వాటిని అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు-న్నాం. 11 నెలల ప్రజాప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ 4వేలకు, వికలాంగ పెన్షన్ 6వేలకు పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలితీర్చే అన్నక్యాంటీ-న్లు ప్రారంభించాం. ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ పథకంలో నిబంధనలు సడలించి లబ్ధిదారుల ఎకౌంట్ లో నేరుగా డబ్బులు చేయాలని నిర్ణయించాం. మత్స్యకారులకు ఆర్థికసాయం అందించాం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చాం. రోడ్లపై గుంతలన్నీ పూడ్చుకుంటూ వస్తున్నాం. జూన్ మాసంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హావిరీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకెళ్తున్నాం అని తెలిపారు.. అయితే, మన ప్రభుత్వం స్కూళ్లు మూసివేస్తుందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు నారా లోకేష్. ఒక్క పాఠశాలను కూడా మూయడం లేదు. అది మన లక్ష్యం కాదు. ఒక క్లాస్ కు ఒక టీచర్ ఉండాలన్నదే మన ధ్యేయం. మన ప్రభుత్వంలో వచ్చేనాటికి కేవలం 1200 స్కూళ్లలో క్లాసుకో టీచర్ ఉంటే, ఇప్పుడు 9800 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ స్కూళ్లలో 45లక్షల మంది విద్యార్థులు ఉండగా, ఇప్పుడు 33లక్షలకు పడిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం. మంత్రి నారాయణ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మంచి ఫలితాలు వచ్చాయి. మన ప్రభుత్వం జూన్ మాసానికి సంవత్సరం అవుతుంది. జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్నీచేస్తాం. బీజేపీ, జనసేన పార్టీతో కలిసి పొత్తుతో పోటీ-చేశాం. నామినేటెడ్ పదవుల విషయంలో వారితో మాట్లాడి పదవులు ఇస్తున్నాం. కొందరు వైసీపీ వాళ్లు అపోహలు సృష్టిస్తున్నారు, వక్ఫ్ సవరణలు ప్రతిపాదించి ముస్లిం సోదరులకు అండగా నిలిచాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత టీడీపీ చూసుకుంటుంది. జనసేనతో కలిసి పోటీ- చేశాం, భవిష్యత్తులో కలిసే ప్రయాణం చేస్తాం, మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు అని స్పష్టం చేశారు..దేశవ్యాప్తంగా విశాఖ స్టీల్ తప్ప అన్ని ప్రైవేటీకరిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సాయం చేస్తున్నారు. వైసీపీ వాళ్లు చిచ్చుపెట్టాలని చూస్తారు, సమర్థవంతంగా తిప్పికొట్టండి అని లోకేష్ పిలుపునిచ్చారు.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనివిధంగా ప్రజలు కూటమికి 94శాతం సీట్లు- ఇచ్చారు. సునావిరీ మాదిరి ప్రజలు ఇచ్చిన తీర్పుతో చరిత్ర తిరగరాశాం, దీనివెనుక కార్యకర్తల కష్టం, త్యాగాలు ఉన్నాయి. నాలుగున్నర దశాబ్దాల్లో అధికారం, ప్రతిపక్షం రెండూ చూశాం. అయితే గత ఐదేళ్ల లాంటి అరాచక పాలన ఇదివరకెన్నడూ చూడలేదన్నారు.. ఇక, టీడీపీ రెండేళ్లకోసారి చేపట్టే సభ్యత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా చేసి చూపించారు. భారత్ లో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు టీ-డీపీకే సొంతం. దానికి కార్యకర్తల కష్టమే కారణం. కార్యకర్తల బీమాను అయిదులక్షలకు పెంచాం, పేదపిల్లలకు నిరంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అందిస్తున్నాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు...ఇక, పార్టీ కేడర్ ఎర్ర బుక్ గురించి అడుగుతున్నారు. మన కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని వదలను.. నా అంతట నేనుగా ఎవరితో గొడవపెట్టు-కోను, మన జోలికి వస్తే మాత్రం వదలను అంటూ హెచ్చరించారు నారా లోకేష్. గత ప్రభుత్వంలో మద్యంలో ఎంత కుంభకోణం జరిగిందో రాష్ట్రమంతా చూస్తున్నారు. ప్రజలను చైతన్య వంతులను చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కొంచెం సమయం ప-÷%-%టటొ-చ్చు. కార్యకర్తలు అహంకారం లేకుండా ప్రజల్లోకి వెళ్లి వారి చుట్టూ తిరగాలన్నారు.. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కేడర్ కు చేరవేసేందుకు మహానాడు తర్వాత కొత్త యాప్ పై టీడీపీ పేరుతో కొత్త యాప్ విడుదల చేస్తాం. కెఎస్ఎస్, బూత్, క్లస్టర్, అందరికీ ఒకే యాప్ ద్వారా కార్యక్రమాలపై సందేశాలు పంపిస్తాం. ఈనెల 18,19,20 నియోజకవర్గ స్థాయిలో మినీ మహనాడు జరుగుతుంది. 27,28, 29 కడపలో మన పెద్దపండుగ మహనాడు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు..

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,మే 15(నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితా పురం గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరరావు – లింగ మ్మ ల కుమారుడైన సాయి – సుక్కమ్మ ( కొణిజర్ల మండలం లింగగూడెం గ్రామానికి చెంది న మాదాసు కోటయ్య, నాగ మణి ల కుమార్తె)లకు జరిగిన క్రైస్తవ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా, అనురాగ దాంపత్యంతో జీవించాలని, వివాహం అనే శుభ కార్యక్రమం జీవితంలో ఒక మైలురాయి లాంటిదని, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన సమాచారం మేరకు ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, గత ఏప్రిల్ నెల నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఎంత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, తీవ్ర నష్టం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ దొడ్ల వెంకన్న ఆవుల నరసింహారావు,బాదావత్ నాగరాజు తొండల ముత్తయ్య అనంతుల శ్రీను, వేముల బుచ్చిబాబు కొమ్మిని అప్పారావు, పల్లె ఉపేందర్ జలగం వెంకటేష్ ఆవుల వెంకన్న, ఆవుల నగేష్, జంపాల ఉపేందర్, మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

## ఇంకుడు గుంతల పనులను పరిశీలించిన డిఎల్ పిఓ



**ఆళ్లపల్లి మే 15 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని ఆళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్, ఇంకుడు గుంతల పనులను జిల్లా అధికారి డి ఎల్ పిఓ ప్రభాకర్ పనులను పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూముల్లో తేమ నిల్వ కావడంలో ఉపయోగపడుతుందని, డంపింగ్ యార్డులో తడి,పొడి చెత్తను వేరు చేయాలని లేకపోతే కలుషితమైతే ప్రమాదం అయ్యే అవకాశం ఉందని పంచాయతీ సిబ్బందికి కార్యదర్శి శిరీష కు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కొత్త పంటల దిశగా ప్రయోగాలు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

## నందమూరి రామకృష్ణను కలిసిన టిడిపి నాయకులు



**ఖమ్మం,మే 15 (నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామ కృష్ణను మర్యాదపూ ర్వకంగా టిడిపి నాయకులు కలిశారు. గురువారం కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామం లో ఏర్పాటు చేసిన అన్న నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కోసం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తనయుడు నందమూరి రామకృష్ణ కి ఖమ్మం కెవిల్సి లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు కేతినేని హరీష్ గుత్త సీతయ్య వడ్డం విజయ్ మందడపు సుధాకర్ గుండె పిన్ని నాగేశ్వరరావు నల్లమల్ల రంజిత్ డివిఎస్ నారాయణ తదితరులు కలిసి స్వాగతం పలికారు.


## పలుగు పార చేతపట్టి ఉపాధి కూలిగా మారిన కలెక్టర్



**దమ్మపేట, మే 15(నినాదం న్యూస్):** సామాన్యుడిలా పలుగు పట్టి మట్టి తవ్వి పారతో మట్టి ఎత్తి ఉపాధి కూలిగా మారిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన అయన ఉన్నత చదువులు చదివి కలెక్టర్ అయ్యారు. విధి నిర్వహణలో భాగంగా గురువారం చంద్రుగొండ మండలం పోకలగూడెం, రవికం పాడు గ్రామాలలో జరుగుతువార్తలు న్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కూలీలతో కలిసి పలుగు,పార పట్టి పనిచేశారు. ఈ క్రమంలో వారి యొక్క స్థితిగతులను జీవన విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడి, ఎంపీడీవో అశోక్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### -టిడిపి పరిశీలకుడు శ్రీమన్నారాయణ



**హుజూర్ నగర్ మే 15 ( నినాదం న్యూస్):** బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ సంస్థాగత ఎన్ని కల పరిశీలకుడు అమరవరపు శ్రీమన్నారాయణ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని కొద్ది రోజుల క్రితం జరిగిన సభ్యత్వ నమోదు ఇందుకు నిదర్శనం అని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవం అయ్యాయి అన్నారు. మరో రెండు మండలాలలో పోటీ నెలకొనగా పార్టీ అధిష్టానానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. నేరేడుచర్ల పట్టణం రూరల్ మండల కమిటీలను కూడా త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు బెల్లంకొండ రామజోగి గౌడ్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు రామయ్య గౌడ్ పార్లమెంటు కార్యదర్శి పంట చిన్నకోటిరెడ్డి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే మస్తాన్ నాయకులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ కీసరి నాగయ్య , ముదిరాజ్ కస్తాల కనక రత్నం, బానోతు నాగేశ్వరావు నాయక్, మేకల రామారావు యాదవ్ ,బాలాజీ నాయక్ ,కొండలు, వీరభద్రరావు ,పోల గాని సురేష్ గౌడ్ ,తురక గోపి , గుండు వెంకటేశ్వర్లు గౌడ్ ,బాలయ్య ,అమరయ్య , ధారగాని కాశయ్య గౌడ్ ,వల్లపు దాసు కోటయ్య గౌడ్, ఆవులపాటి శ్రీను, బత్తిని జానకి రాములు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కష్టాల మహేష్ , అయిల వెంకన్న గౌడ్ ,దొంతగాని సోమయ్య ,మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని వెంకటేశ్వర్లు , కొమ్మ గాని వెంకట్రావమ్మ ,కస్తూరి సంతోషమ్మ ,అనూష బానోతు సత్యవతి , తదితరులు పాల్గొన్నారు

# న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలి

- తక్కువ పెట్టుబడితో మంచి పోషక విలువలతో కూడిన పంట సాగుకు చర్యలు
- న్యాచురల్ ఫార్మింగ్ రైతులకు ప్రత్యేకంగా ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు
- న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మే15(నినాదం న్యూస్):** జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. న్యాచురల్ ఫార్మింగ్ క్రింద చేపట్టిన కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ క్లస్టర్ వారీగా చేపట్టిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం న్యాచురల్ గా చేసే వ్యవసాయం ద్వారా వచ్చే పంటలో పోషక విలువలు అధికంగా ఉండేవని, నేడు ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతుకు పెట్టుబడి పెరగడంతో పాటు వచ్చే పంట దిగుబడిలో నాణ్యత ఉండటం లేదని, న్యాచురల్ ఫార్మింగ్ పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. మన పూర్వీకులు తిన్న ఆహారంలో ఉన్న పోషక విలువలలో నేడు మనకు కనీసం 20 శాతం మించి ఉండటం లేదని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ పై విస్తృత ప్రచారం కల్పించి, దీనికి ఆసక్తి కనబరిచిన రైతుల పొలాల దగ్గర ఫీల్డ్ సాయిల్ టెస్టింగ్ చేసే యంత్రాలు తెప్పించుకొని సాయిల్ ప్రొఫైల్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. పొలాలలో ఉన్న లోపాలను పరిశీలించి న్యాచురల్ గా అధిగమించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టాలని గుర్తించి రైతులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. రైతులు న్యాచురల్ పద్దతులను పాటిస్తున్నార లేద వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించాలని అన్నారు. రైతులతో ఎప్పటికప్పుడు సంప్రదించేందుకు గ్రామాలలో ఇద్దరు రైతు మిత్రలను వారం రోజులలో ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఒక క్లస్టర్ లో ఒక క్రాప్, రైతులను వ్యవసాయ విస్తరణ అధికారి ఎంపిక చేసుకొని అక్కడ న్యాచురల్ ఫార్మింగ్ జరిగేలా చూడాలని, 6 నెలల తర్వాత పండిన పంటకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దగ్గర ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పండించిన పంటలు అమ్ముకునేందుకు కూడా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ వద్ద కేవలం ఆర్గానిక్, న్యాచురల్ పద్ధతులలో పండిన పంటలు మాత్రమే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, ముందుగా పంట పొలాల దగ్గర పరీక్షలు నిర్వహించి, న్యాచురల్ పద్ధతిలో సాగు జరిగిందని ధృవీకరించిన తర్వాతే మార్కెట్ లో అవకాశం కల్పిస్తామని అన్నారు. మనం న్యాచురల్ ఫార్మింగ్ చేసిన తర్వాత సాయిల్ టెస్టింగ్ చేసి ఎటువంటి మార్పులు వచ్చాయో పరిశీలించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ చేసే దగ్గర రెగ్యులర్ గా సాయిల్ టెస్టింగ్ చేస్తామని, రెగ్యులర్ గా సాయిల్ ప్రొఫైల్ పెరగాలని, పెట్టుబడి తగ్గి, పంట దిగుబడి పెరగాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పంటలు పండించే రైతుల పద్ధతులను గ్రామాలలో ఇతర రైతులకు చూపించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ కు డిమాండ్ వచ్చిన తర్వాత గ్రామాల వారీగా కూడా మనం ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఆర్గానిక్ పద్ధతుల్లో సాగుచేసిన పంటలను తినడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని దీని పట్ల ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. న్యాచురల్ పద్ధతుల్లో సాగు చేసే రైతులకు అవసరమైన పశువుల మల విసర్జనలు, ఇతర ఇన్ పుట్ పరికరాలను అందేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. ఆర్గానిక్ ఫార్మర్ రామిరెడ్డి మాట్లాడుతూ, 25 సంవత్సరాల నుంచి వర్మి కంపోస్ట్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులు న్యాచురల్ ఫార్మింగ్ వైపు పెద్ద ఎత్తున ముందుకు వచ్చే ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులకు న్యాచురల్ ఫార్మింగ్ చేసేందుకు వీలుగా ఇన్ పుట్ యూనిట్లను అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మే 15(నినాదం న్యూస్):** అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం మండలంలోని పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ముందుగా సీతారాంపురం గ్రామంలో నెల్లూరి గోపాలకృష్ణ మనవడి బారసాల వేడుకల్లో పాల్గొని బాబుని ఆశీర్వదించారు. అనంతరం స్వగ్రామైన తాటిసుబ్బన్నగూడెంలో జరుగుతున్న వివాహ వేడుకల్లో పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే ముద్దులగూడెం గ్రామంలో జరుగుతున్న షేక్ నాగుల్ మీరా కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాగంటి శ్రీనివాసరావు, బేతిని నాగేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, కేవీ సత్యనారాయణ, ఎస్కే వలీ పాషా, మాజీ సర్పంచ్ సున్నం రాము, దొడ్డ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మణుగూరు మే 15 (నినాదం న్యూస్):** మణుగూరు మండలంలో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను 55 మంది లబ్ధిదారులకు మండలంలో 55, 6, 3 00 విలువ గల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. పేద ఇంటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ప్రతి మండలానికి కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి మండలంలో నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, తెల్ల రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు, వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన వాళ్ళందరికీ 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పేదల కోసం సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సన్న ధాన్యం పంటకు 500 రూపాయలు బోనస్ అమలు చేస్తున్నామని, అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై ప్రతిపక్షాలకి మింగుడు పడటం లేదని సోషల్ మీడియాల ద్వారా దుష్ప్రచారం చేయడం మొదలు పెట్టడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఇది ప్రజలకు రాజ్యాంగపరంగా అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఎవరైతే నిరుపేదలకు సంక్షేమ పథకాల అందని వారు తమ వద్దకు రావాలని వారికి తప్పనిసరిగా న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్యాయాలకు అక్రమాలకు అవినీతికి తావులేని పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి పాలను చూసి ప్రతిపక్షాలు వాళ్లరకరకాల ఆరోపణ చేస్తున్నారని ఆయన దుయ్యబెట్టారు. నష్టాల్లో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇప్పుడు ఇప్పుడే గాడిలో పడేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రతి ఒక్కరూ అర్శిస్తున్నారని కేవలం ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ ఇమ్మానుయేలు, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాదు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పేరు నాకు నవీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవికి అయాన్‌కు దాత సాయం





**ఖమ్మం,మే 15(నినాదం న్యూస్):** ఖమ్మం ముస్తఫా నగర్ లో హెూం గార్డుగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ రఫీకి ఇద్దరు సంతానం. ఒక కుమార్తె , కుమారుడు ఉన్నారు. కుమారుడు మహ్మద్ అయాన్ కు చిన్ననాటి నుంచి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. వయస్సు పెరిగిన తర్వాత గుండెకు శస్త్రచికిత్స చేయాల్సి వస్తుందని డాక్టర్లు తెలిపారు. అయాన్ ప్రస్తుతం మూడేళ్ల వయస్సుకు వచ్చాడు. అతనికి శస్త్రచికిత్స అత్యవసరమని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అందుకు గాను రూ.4 లక్షల వరకు వైద్య ఖర్చు అవుతుందని తెలిపారు. హెూం గార్డుగా విధులు నిర్వర్తించే రఫీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో దాతల సాయం కోరాడు. ఒక న్యూస్ ఛానల్ లో పని చేస్తున్న ఖదీర్ ని ఆశ్రయించాడు. ఖదీర్ కు ఆప్తమిత్రులైన చిన్న పిల్లల వైద్యులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు ను సంప్రదించాడు. డా. కేవి కృష్ణ రావు హైదరాబాద్ లోని వైద్యులతో మాట్లాడి ఫీజు , ట్రీట్మెంట్ విషయంలో చొరవ తీసుకున్నారు. డా. కూరపాటి ప్రదీప్ కుమార్ కు కుటుంబ సంబంధాలు కలిగిన చలసాని ఝాన్సీ కుమార్తె –అల్లుడు వంశీ – సుప్రజల ద్వారా చిరంజీవి అయాన్ కు జరిగిన గుండె శస్త్ర చికిత్సకు లక్ష రూపాయల సాయం అందించి, అయాన్ ను దీవించారు. మనిషి మనిషికి ఉపయోగ పడాలని ఝాన్సీ అభిప్రాయ పడ్డారు. పక్షులు , జంతువులు తమ జాతికి సహాయం చేసుకుంటున్నట్లుగా , మానవ జాతి పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. వైద్యులు , జర్నలిస్టు సమక్షంలో లక్ష రూపాయల నగదును మహ్మద్ అయాన్ తండ్రి మహ్మద్ రఫీకి అందించారు. ఈ కార్యక్రమంలో డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు , జర్నలిస్ట్ ఖదీర్ , చలసాని ఝాన్సీ , మంగా తదితరులు పాల్గొన్నారు.

# మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు అవగాహన

### -కే.వి.కే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్



**హుజూర్ నగర్ (గరిడేపల్లి) మే 15 ( నినాదం న్యూస్):** గరిడేపల్లి మండలంలోని రేగులగడ్డ తండాలో గురువారం నాడు భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం–గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి అయిన ప్రతి రైతు తమ భూమి యొక్క మట్టి నమూనాను సేకరించి భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. ఎండాకాలం తొలకారి వర్షాలకి లోతన వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు. పచ్చిరొట్ట ఎరువులు వేసుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు. తర్వాత రైతులకు మట్టి నమూనా సేకరించే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు బి. శ్రీనివాస్ , డి . నారాయణ, ఎస్. లింగయ్య, బిక్షం మరియు తదిత రులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అన్నం సేవా ఆధ్వర్యంలో అంత్యక్రియలు



**ఖమ్మం,మే 15(నినాదం న్యూస్):** గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలోని ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుర్తుతెలియని 40 సంవత్సరాల మగ వ్యక్తి రైలు పట్టాల వద్ద మృతి చెందినాడు మృతదేహం దగ్గర ఖమ్మం నుండి విజయవాడ వెళ్ళు రైల్వే టికెట్ కలిగి ఉన్నాడు ఇంకా అతని వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదు ఇట్టి మృతదేహాన్ని రైల్వే పోలీస్ వారు ఖమ్మం మార్చురీ లో భద్రపరిచినారు ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున రైల్వే పోలీస్ వారు శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే మహిళా పి సి సమక్షంలో మరియు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని తెల్ల వస్త్రంతో చుట్టి పూలతో గౌరవించి మృతదేహాన్ని మార్చురీ నుండి బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు

## చెరుకూరి వెంకటయ్యకు పలువురు నివాళులు:



**ఖమ్మం,మే 15( నినాదం న్యూస్):** రఘునాథపాలెం మండలం కోయచిలుక గ్రామ వాస్తవ్యులు చెరుకూరి వెంకటయ్య దశ దిన కర్మకు హాజరయ్యి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్లగర్ల హనుమంతరావు,మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు,సీనియర్ లీడర్ కిలారు వెంకట రమణ, మాజీ జడ్పీటీసీ మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, సిపిఎమ్ మహిళా నాయకురాలు జి శ్రీదేవి, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, రఘునాథ పాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెంటాల ప్రసాద్, కోయచిలుక గ్రామ శాఖ అధ్యక్షుడు మాదంశెట్టీ హనుమంతరావు, మేళ్లచెరువు సీతారాములు, నాంపల్లి శంకరయ్య, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, మాదంశెట్టి సాయి కుమార్ తదితరులు ఉన్నారు. అనంతరం వారి కుమారుడు కోయచిలుక గ్రామ మాజీ వైస్ చైర్మన్ చెరుకూరి పూర్ణచంద్రరావుకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేయటం జరిగింది..

## మృతదేహాన్ని మార్చురీకి తరలింపు

**ఖమ్మం, మే 15(నినాదం న్యూస్):** 60 సంవత్సరాల లోపు గుర్తు తెలియని వృద్ధుడు ఖమ్మం నగరంలోని ఒకటవ పట్టణ పోలీస్ పరిధిలో మాతృశ్రీ వైద్యశాల దగ్గర్లో బ్రిడ్జి ప్రక్కన మామిళ్లగూడెం వెళ్లే దారి దగ్గర మతిస్థిమితం కోల్పోయి మాసిన బట్టలతో ఉండి వడదెబ్బతో వేడికి రోడ్డు మీదనే పడిపోయి వాంతులతో చనిపోయినాడు ఒకటో పట్టణ పోలీస్ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు పోలీసుల సమక్షంలో ఇంత దేహాన్ని ఘటనా స్థలం నుండి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# టేకు కలప పట్టివేత



**వెంకటాపురం(నూగూరు) మే 15,నినాదం న్యూస్ :** మండల పరిదిలోని సూరవీడు కాలనీ వద్ద అటవీశాఖ అధికారులు విశ్వసనీయ సమాచారం తో గురువారం నాడు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో 10భారీ టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కలప స్మగర్లు మైదాన ప్రాంతాల్లో విక్రహించేదుకు ఆ ప్రాంతంలో దాచి పెట్టగా అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఇదే విషయం పై విచారణ జరుపుతున్నట్లు రేంజర్ చంద్రమౌళి తెలిపారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



**నర్సంపేట, మే 15(నినాదం):** మే 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏటీఎఫ్టీ యు (న్యూ)మోడెం మల్లేశం పిలుపు నిచ్చారు.నర్సంపేటలో అన్ని కార్మికసంగాల ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలి నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు.సార్వత్రిక సమ్మె విజయవంతం చేయుటకు అన్ని కార్మిక సంఘాలు సహకరించగలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు గోనె యువరాజు,కొల్లూరి లక్ష్మీనారాయణ, ఎలకంటి రాజేందర్,మునేశ్వర్,సాగర్,రైతుకూలీ సంఘం నాయకులు,పైడి,భూమా అశోక్, బొర్రా ఆనంద్, కడారి సురేష్, న్యూ నర్సంపేట పట్టణ నాయకులు మంద మల్లన్న,మెరుగు జనార్ధన్, బొల్లెన రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెండ్లికి సాయం...

- మానవత్వం చాటిన కుంజా సూర్య




**ములుగు ప్రతినిధి, (నినాదం):** పేదింటి ఆడబిడ్డ పెండ్లికి సాయం అందించి తన ఉదారత చాటుకున్నాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్య... ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహ్మద్ గఫార్ కూతురు వివాహం నిశ్చయం కాగా, వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న కుంజా సూర్య తనవంతు సాయం అందజేశారు. ఈ నెల వివాహం జరుగనుండగా పెండ్లికి ఆవసరమైన బియ్యం, వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, రాజుకుమార్,రమేష్, తరుణ్,చోటు,అలీ, రిజ్వాన్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు స్పీడప్ చేయాలి



**నూతనకల్ మే 15, నినాదం న్యూస్:** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్ళు స్పీడప్ చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మండల పరిధిలోని ఎర్రపాహడ్ ఐకెపిలో పర్యటించారు. తేమశాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. తాలు పేరుతో తరుగు తీస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి సెంటర్లో బోర్డు ఏర్పాటు చేసి టర్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో వివరాలు ప్రదర్శించాలని చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు ,తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల వ్యవసాయ అధికారి మురళి, ఏపీఎం రమణాకర్, ఏపీఓ శ్రీరాములు, సెంటర్ ఇన్చార్జి సత్తయ్య, పద్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియాలో కోదాడ వాసి అనుమానాస్పద మృతి



**కోదాడ,మే 15 (నినాదం న్యూస్):** సౌదీ అరేబియాలో కోదాడ పట్టణానికి చెందిన షేక్. తాజుద్దీన్ దమామ్ పట్టణంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు పట్టణానికి చెందిన తాజుద్దీన్ జీవనం కోసం గత పది సంవత్సరాల క్రితం దమామ్ పట్టణానికి వెళ్లి కార్ డ్రైవర్గా పని చేస్తున్నాడు. ఇటీవల కాలంలో తానే సొంతంగా ఒక వ్యక్తి పేరు మీద లైసెన్స్ తీసుకొని కూరగాయల దుకాణం పెట్టుకుని. నడిపిస్తున్నాడు. కుటుంబ సభ్యులు కపిల్ అనే వ్యక్తి వేధిస్తూ ఈనెల 8వ తారీఖున పెట్రోల్ పోసి హత్యచేశారని ఆరోపిస్తున్నారు.బుధవారం ఉదయం చనిపోయినప్పటికీ ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఉన్నారని సాయంత్రం తాజుద్దీన్ స్నేహితుల ద్వారా మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ విషయం తెలియడం కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతూ పట్టణంలోని 26 వార్డులో రోదనలు మిన్నంటాయి. వారిది అసలే నిరుపేద కుటుంబం కావడం మృదేహాన్ని కోదాడకు తీసుకువచ్చేలా ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

# రేషన్కార్డ్ న్యూ, యాడింగ్ పరిశీలన



**నూతనకల్ మే 15 నినాదం న్యూస్:** మండల కేంద్రంలోని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో కొత్త రేషన్ కార్డు జారీ కోసం, యాడింగ్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులతో పాటు గ్రామసభ, ప్రజా పాలన ,మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేకించి తహశీల్దార్ శ్రీనివాసరావు..ఆఫీస్ సిబ్బంది, డీలర్లతో.... రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పున పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు దరఖాస్తు చేసుకున్న నెంబర్, ఇంటి నంబర్, రేషన్ డీలర్ నంబర్, దరఖాస్తుదారుడి పేరుతోపాటు ఆ కుటుంబంలో గల కుటుంబ సభ్యుల పేర్లు,వయసు, ఆధార్ నంబర్లు, సామాజిక వర్గం, వంటగ్యాస్ వివరాలు, ఏజెన్సీ పేరు ,తదితర వివరాలు నమోదు చేస్తున్నారు. దరఖాస్తు దారుడు అర్హుడా కాదా అనే ఆప్షన్ కూడా చూస్తున్నారు. దరఖాస్తులు పరిశీలన చేస్తూ అర్హులను గుర్తిస్తున్నారు.

# వర్షాకాలానికి ముందే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

- జిల్లాలో 80 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కలెక్టర్ పి.ప్రావీణ్య



**ఎల్కతుర్తి, మే15(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోదాంల వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇప్పుడు వరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఎన్ని మిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయి, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలకు డబ్బులు జమా అవుతున్నాయా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఇంకా ఎన్ని గన్నీ బ్యాగులు ఉన్నాయి. ఒక్కో గన్ని బ్యాగుకు ఎంత ధర పడుతుందనే వివరాలను అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు చేశారు.మండలంలోని వీరనారాయణపూర్ లో తొలి విడత మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌందర్య, సుశీల ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్సు ఎక్కడినుండి తీసుకు వస్తున్నారు, ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చయిందని, ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకే రేటు ప్రకారం చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ వచ్చాయని, ఆ దశకు వచ్చిన వాటిని బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేస్తున్నారా, ఈ గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా మొదలుపెట్టని ఇండ్లను ఎప్పటినుండి ప్రారంభిస్తారని గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులతోనూ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు దాదాపుగా 150 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. రెండు వారాలలో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వీరనారాయణపూర్ లో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసి ఆన్లైన్ అయిన ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు. వివిధ మహిళా వీవో గ్రూపుల ద్వారా లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

మిగతావి కూడా త్వరలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు స్థానికులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆస్పత్రులకు నోటీసులు

- కొనసాగుతున్న తనిఖీలు
- రెండు స్కానింగ్ సెంటర్లు సీజ్

**కోదాడ, మే 15 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనుమతులు లేని ఆసుపత్రులు, నకిలీ వైద్యులు వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గత కొద్ది రోజులుగా ఈ వ్యవహారం నడుస్తోంది. రెండు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశారు. ముగ్గురుపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులకు సంబంధించిన విషయంలో సూర్యపేట పోలీసులు లంచం డిమాండ్ చేశారని ఒక వ్యక్తి ఏసీబీ ని ఆశ్రయించగా సూర్యాపేట డిఎస్పీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డి.ఎస్.పి పార్థసారథి, టౌన్ సిఐ వీర రాఘవులు ను విచారించి కేసు నమోదు చేశారు. అనుమతి లేని ఆసుపత్రులు, నకిలీ డాక్టర్ల వ్యవహారం ముదురుతుండటంతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం జిల్లా వైద్య శాఖ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న ఆసుపత్రులు నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ల్యాబ్స్ స్కానింగ్ సెంటర్లను పర్యవేక్షి ంచేందుకు జిల్లా వైద్య శాఖ అధికారి పర్యవేక్షణలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కింద క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం సమర్థవంతంగా అమలు చేసేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కోదాడ డివిజన్లో ఒక బృందం సూర్యాపేట డివిజన్లో రెండు బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు చేసిన తనిఖీలలో నిబంధనలు పాటించని 12 ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం విలేకరులకు తెలిపారు. ఏడు ఆసుపత్రులకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని రెండు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలు చేసేందుకు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి అనుసంధానంగా ఇద్దరు వైద్యులతో కూడిన ఒక ప్రత్యేక శరణం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చిన ఆసుపత్రుల వివరాలను డాక్టర్ కోటాచలం తెలిపారు. సూర్యాపేట డివిజన్లో శ్రీ సూర్య హాస్పిటల్, చిన్నారి పిల్లల ఆసుపత్రి, శ్రీ భవాని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, అను ఆసుపత్రి, రోహిణి ఆసుపత్రి, రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, సాయిరాం ఆస్పత్రి, సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, శ్రీ సాయి మారుతి ఆసుపత్రి, శ్రీ రుద్ర ఆసుపత్రి, యూనిక్ రెయిన్బో పిల్లల ఆసుపత్రి లకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కోదాడ లో లక్ష్మీ నవీన్ ఆసుపత్రి, శ్రీ సురక్ష ఆసుపత్రి, హుజూర్నగర్ లో చందన ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి లకు నోటీసులు ఇచ్చామన్నారు. సూర్యాపేటలో ఆపిల్ స్కానింగ్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్ లను సీజ్ చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో అనుమతులేని మరిన్ని ఆసుపత్రులు, నకిలీ డాక్టర్ల వ్యవహారం బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రమణక్కపేటలో పెసా గ్రామసభ





**మంగపేట, మే 15 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని రమణక్కపేట, గొల్లగూడెం ఇసుక క్వారీల నిర్వహణ కోసం రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో రమణక్కపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కోరం రాజు ఆధ్వర్యంలో గురువారం పెసా గ్రామ సభ నిర్వహించారు. ఈ పెసా గ్రామ సభకు మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్, రమణక్కపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి చందా భద్రయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలో కొమరం భీం ఎస్టీ ఇసుక లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ ఇసుక సొసైటీ ఒక్కటే ఉంది. రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 106 మంది గిరిజన ఓటర్లు ఉన్నారు. గ్రామసభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు (36)మంది హాజరు కావాలి. గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 88 మంది హాజరయినట్లు అధికారులు తెలిపారు. నిభందనల ప్రకారం కోరం ఉండడంతో అధికారులు గ్రామ సభను నిర్వహించారు. సొసైటీని గుర్తించడం కోసం చేతులు ఎత్తి అభిప్రాయం తెలిపే పద్దతిలో అధికారులు ఓటింగ్ నిర్వహించారు. కొమరం భీం ఎస్టీ ఇసుక లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ ఇసుక సొసైటీ కాంట్రాక్ట్ సొసైటీకి అనుకూలంగా ఏకగ్రీవంగా సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. దీంతో సభ్యుల అభిప్రాయం మేరకు కొమరం భీం ఎస్టీ ఇసుక లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ ఇసుక సొసైటీ ఇసుక రీచ్ నిర్వహణ భాద్యతలు అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గొల్లగూడెం ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం రమణక్కపేటలో పెసా గ్రామ సభ నిర్వహిస్తున్నారని తెలుసుకున్న రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొంత మంది గిరిజనులు గ్రామ సభ జరుగుతున్న ప్రదేశానికి రావడానికి ప్రయత్నించగా రమనక్కపేటకు చెందిన కొంతమంది గిరిజనేతరులు వారిని అడ్డగించారు. అయినా కాని కొంత మంది సభ జరుగుతున్న చోటకి వచ్చి గొల్లగూడెంకు సంబందించిన విషయంలో రమనక్కపేటలో పెసా గ్రామ సభ నిర్వహిస్తారని, మీ దగ్గర ఏం ఆధారాలు ఉన్నాయని అధికారులను నిలదీశారు. దీంతో రమనక్కపేటకు రాజుపేటకు చెందిన గిరిజనుల మధ్య గొడవ , తోపులాట జరిగింది.

ఈ గందరగోళం జరుగుతుండగానే అధికారులు అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఈ క్రమంలో రమనక్కపేట చెందిన వారు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారుల తీరు వలనే గ్రామ సభ వాయిదా పడిందని ఆరోపిస్తూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. దీంతో పోలీసులు ఇరువర్గాల వారికి నచ్చచెప్పి శాంతింప చేసారు. రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన పెసా గ్రామ సభ సందర్భంగా ఎలాంటి గొడవలు, ఆందోళనలు జరగకుండా ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం

- ఎమ్మెల్యే భూక్య మురలీనాయక్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 15 ( నినాదం న్యూస్):** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలమని మహబూబాబాద్ శాసనసభ్యుడు సూర్యాపేట నియోజకవర్గ పరిశీలకులు మురళి నాయక్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చివ్వెంల మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఏ పార్టీకైనా కార్యకర్తల బలమని గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండడానికి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్న ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి నీ అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ ,కోతి గోపాల్ రెడ్డి ,ఎలిమినేటి అభినయ్, తిరుమల ప్రగడ అనురాధ, చింతమల్ల రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయి బాబా ఆలయ 18వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**చింతపల్లి, మే 15( నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి బాబా ఆలయ 18వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో గురువారం స్వామివారి వేడుకల నిర్వహణ కరపత్రికలను ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి 29 వరకు స్వామివారి ఆలయ అష్టాదశమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29వ తేదీన శ్రీ స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి ఆండాళ్ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం 11. 00 గంటలకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాలను బ్రహ్మశ్రీ కొడకొండ్ల రామశరణ్ శర్మ, శానగొండ శివ కిరణ్ శర్మ, ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ఊరే కృష్ణయ్య, కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి,తడకమళ్ళ శ్రీనివాస్, గోవింద్ యాదగిరి, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..



**నర్సంపేట, మే 15(నినాదం):** ప్రతి పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని టీడీపీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి అడప నర్సింహారావు అన్నారు.నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపేట గ్రామంలో తారక రామారావు విగ్రహానికి నర్సింహా రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహారావు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద భీమా కల్పించడం జరుగుతుందన్నారు. తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలు దిశల గర్వంగ తలెత్తుకునే విధంగా నిలబెట్టిన మహనీయుడన్నారు. పటేల్,పట్వారి వ్యవస్థను రద్దు చేసి ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో మండలాలు ఏర్పాటు చేశారన్నారు. పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం, చేనేత వస్త్రాలను ధరించాలని చీర దోతి, వృద్ధులకు పింఛన్లు ఉండటానికి ఇల్లు, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహా పురుషుడని నర్సింహా రావు తెలిపారు. నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు కొక్కు జంపయ్య,చెన్నారావుపేట మండల అధ్యక్షులు అల్లాడి వెంకటనారాయణ లు మాట్లాడుతూ ఈనెల 27, 28,29 తారీకులలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఉన్నందున, నర్సంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో కడపకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, జ్వరెన్స్, సుందరరాజ్, బాలస్వామి, రాకేష్, ప్రదీప్, షోరిరాజ్, లర్థు మారయ్య, ప్రకాష్, వలిరియన్, దాసయ్య, సునీల్, బొటర్, తోమాస్ జోజి, కిరణ్, సలోమాన్, రవి, సమ్మయ్య, కృష్ణ, జయప్రకాశ్, శౌరి రాజు, సుందర్, బాలయ్య, , తన్మయ్, విస్మయ్, ఎండీ. రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**మహాముత్తారం, మే 15(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుడికందుల సతీష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్కిరెడ్డి ప్రశాంత్రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ఆదేశాల మేరకు సతీష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5,016ల నగదును సతీష్ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా కీసరి నాగయ్య ముదిరాజ్





**హుజూర్నగర్ (గరిడేపల్లి), మే 15 (నినాదం న్యూస్):** మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పునరువైభవానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు లిఅమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా కీసరి నాగయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి గా పోలగాని సురేష్ గౌడ్ లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలోనీ విలేకరులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ. మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సమాయత్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిందని.ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాఠశాల భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, బస్టాండ్, సబ్ స్టేషన్, వంటి మౌలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగినవేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలకు, నందమూరి, నారా, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మహేశ్వరం మే 15 (నినాదం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలంలో అర్హులైన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది కుటుంబాలకు దీవెనలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మహేశ్వరం మండల తహసిల్దార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై కోర్టులు మొట్టికాయలు వేసినా మారరా?

- ప్రభుత్వ పాలనా తీరును ఎండగట్టిన ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 15( నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, అనాలోచిత నిర్ణయాలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్న ప్రభుత్వ పాలన తీరు మారడం లేదని బీ ఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మీడియా ముఖంగా ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలను ఎప్పటికప్పుడు కోర్టులు తప్పు పడుతూనే ఉన్నాయి. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రావడమే అబద్ధాల పునాదులపై వచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రజలనే కాదు కోర్టులను సహితం తప్పుదోవ పట్టిస్తున్నారు. సీఎం ఫ్రస్టేషన్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం అనడంతో ప్రజలు నవ్వుకుంటున్నారు. అనాలోచితనిర్ణయాలు, అనుభవరాహిత్య నిర్ణయాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 మాసాలు దాటిన ఏం అభివృద్ధి చేయకుండా బిఆర్ఎస్ పై బురద చల్లుతున్నారు. ఇప్పటికే గత ప్రభుత్వంపై పదికి పైగా ఎంక్వరీలు వేశారు ఎక్కడ ఏం రుజువు చేయలేక పోయారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పుడు మళ్ళీ ధరణి, ఫోరెన్సిక్, అడిట్ అని మళ్ళీ మరో ఎంక్వైరీ వేస్తారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా ఆరోపణలు మాని రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్




నాచారం, మే 15 ( నినాదం న్యూస్) : మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, దేవ్ రాజ్, రాజు, చారి, బాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా సోమేశ్‌యాదవ్ జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ మే 15 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, పార్టీ ముఖ్య నేతల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా నంది హిల్స్ లోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాశీస్సులు పొందారు. అనంతరం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను సోమేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు సోమేశ్ యాదవ్ వచ్చే కేక్ కట్ చేయించి శాలువాలు కప్పి పుష్పగుచ్చారు అందించి మిఠాయిలు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ పార్టీ పటిష్టత కోసం హితోదికంగా కృషి చేస్తూ, పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి



నాచారం, మే 15 ( నినాదం న్యూస్) : దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురి కాలనీ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హమాలీ శ్రీనివాస్, రెడ్డి సంఘం నాయకులు కాసం రాజిరెడ్డి, ధర్మారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, మే 15 (నినాదం న్యూస్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్లోని చిన్నరాయిని చెరువు ను ఇరిగేషన్ ,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ,రెవిన్యూ, జలమండలి,అధికారులు, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎం బి సి చైర్మన్ నందికంటి శ్రీధర్ గార్లతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. అధికారులతో కలిసి చెరువు చుట్టూ తిరిగి అక్కడ ఉన్న సమస్యలను పరిగణలోకి తీసుకొని చెరువులోకి మురుగునీరు చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ చెరువులో ఉన్న గుర్రపుడెక్కరాళ్ళను తీసివేయాలని వచ్చే వర్షం కాలం దృష్టిలో పెట్టుకొని చెరువును శుభ్రపరచాలని, చెరువు సమీపంలో గల భూ యజమానులను ఒప్పించి టిడిఆర్ ఇప్పించేందుకు కృషి చేస్తానని అధికారులకు తెలిపారు, చెరువు పక్కన గల ఆనంద్ రావు నగర్ సమీపంలో భారతీ నగర్ ద్వారా ప్రవహించే వరద ప్రవాహానికి అదనపు వాటర్ వెంటు నిర్మించాలని మురుగునీరు చెరువులోకి చేరకుండా డైవర్షన్ చేసేందుకు సంపూర్ణంగా అయ్యేవిధంగా, ఇక్కడ క్లీన్ వాటర్ తో మంచిగా నీళ్ళతోఉండేటట్టు చేసుకోవడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. అధికారులు కూడా పరస్పర సహకారం, సమన్వయంతో త్వరలోనే బడ్జెట్లో సాంక్షన్ ఇప్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని, ఈ చిన్న రాయిని కుంటచెరువును మంచినీళ్ల కుంట చేయాలని సంకల్పంతోటి ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి. ఈ. శుక్లజ , ఏఈ సుధీర్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డి ఈ ప్రశాంతి, ఏ ఈ వరుణ్ దేవ్, జలమండలి డీజీఎం సాంబయ్య, ఏఈ కృష్ణమాచారి, రమేష్, రెవిన్యూ అధికారులు డిప్యూటీ తహసిల్దార్ పృథ్వి కుమార్, ఆర్ . ఐ.రమ్య స్థానిక కాలనీవాసులు హరిబాబు, శ్రీశైలం, శ్రీనివాస్ అయ్యర్, లారెన్స్, డి.ఎస్.ఎన్ శర్మ ,నరహరి, గౌరీ శంకర్ ,తేజ శ్రీధర్, అప్సర్, తిరుమలయ్య, దాసు బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ డిల్లీ పరమేష్ శోభన్, శ్రీనివాసులు, సూర్య ప్రకాశ్ రెడ్డి, పవన్, శరణగిరి, సురేష్, యాద గిరి, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, అరుణ్, స్థానిక కాలనీవాసులు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతీకగా బొల్లారాన్ని తీర్చిదిద్దుతున్నాం

- 15 కోట్ల రూపాయలతో గల్లిగల్లీకి సిసి రోడ్లు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం/ పటాన్‌చెరు, మే 15 (నినాదం న్యూస్): పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బొల్లారం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు.. అంతర్గత మురుగు నీటి కాలువలు.. ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- జిహెచ్ఎంసి కమిషనర్ కమిషనర్

నాచారం, మే 15 ( నినాదం న్యూస్) : కాప్రా సర్కిల్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏర్పాటుచేసిన ముఖాముఖి సమావేశానికి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ హాజరయ్యారు. కమిషనర్ కి కాలనీ ప్రెసిడెంట్ వి. శేఖర్, జనరల్ సెక్రెటరీ శ్రీరాములు కాలనీకి సంబంధించి పరిష్కరించవలసిన సమస్యలపై కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలనీ వారి నుండి పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచడానికి ఇంటింటి నుండి చెత్త వ్యాపార స్థలాల నుండి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ ఆటో వారికి ఇవ్వడం వలన పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగడమే కాకుండా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పై కూడా భారము తగ్గుతుందని వివరించారు. ఎక్కువ రోజులు డంపింగ్ యార్డ్ ను వినియోగించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. చెత్తను ఆరు బయట ప్రదేశాల్లో పడవేయకుండా మున్సిపల్ ఆటో వారికి ఇవ్వడం వలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ శానిటేషన్ రఘు ప్రసాద్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగేందర్, . మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, మే 15 (నినాదం న్యూస్): వేసవిలో ప్రజల దాహార్తి నీ తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ వెంకటాపురం లో కానాజీ గూడ వై జంక్షన్ లో స్థానికలచే ఏర్పాటు చేసిన చలివేంద్రమును ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, రెడ్డి ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజల దాహార్తి నుండి ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయని దానికి ఏర్పాటుచేసిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, వై సదానంద్ వీరేష్ కన్నా ,శంకర్ ,రాజు, రాజశేఖర్ ,నవీన్, రాము, కృష్ణ, జమేధర్, శ్రీనివాస్, ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం

- తెలంగాణ మహిళలతో కాళ్లు కడిగిస్తారా.?
- బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్



చేవెళ్ళ, మే 15(నినాదం న్యూస్): వీరవనితలు పుట్టిన నెలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వారు చేవెళ్ళ లో విలేకరులతో మాట్లాడుతూ... అందాల పోటీలకు వచ్చిన యూతుల కాళ్ళను మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం సరికాదన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరిమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. విదేశీ అందగత్తెలకు తమ కాలు కడిగి రుమాలతో తుడిపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాలు కడిగించడం, తుడిపించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, తెలంగాణ గర్వించే సమ్మక్క, సారక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరమన్నారు. యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు పనులు ప్రారంభం



కుత్బుల్లాపూర్, మే 15 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల లో సంప్రదించగా వారి సమ్యసపై కొలను హనుమంత రెడ్డి స్పందించారు. ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐ మధ్, ఎం. డీ అజీమ్, ఎం. డీ ఇమ్రాన్, ఆసిఫ్ ఖాన్ , శారీఫ్, జఫ్ఫార్, మహేందర్, ఎం. డి ఆసిఫ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు డీవీఆర్ ఆర్థికసాయం



చేవెళ్ల, మే 15 (నినాదం న్యూస్): చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన రైతు పట్నం సదానందం యొక్క ఎద్దులు నిన్నటి పిడుగు పాటుకు చనిపోవడంతో విషయం తెలుసుకున్న చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ దేవర వెంకట్ రెడ్డిగారు బాధిత రైతుకు ఆర్థిక సహాయంగా రూ .5000 లను పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గోపాల్ గార్ల ద్వారా అందించారు.

## బస్తీల ప్రజలకు అండగా ఉంటాను..

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



మేడ్చల్ మల్కాజిగిరి,మే15,(నినాదం న్యూస్): నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న బస్తీల పర్యటనలో భాగంగా కంటోన్మెంట్ 3వ వార్డ్ మట్ ఫోర్ట్, చర్చ్ లైన్ రోడ్, శ్రీరామ్ నగర్, అంబేద్కర్ నగర్ గాంధీ నగర్లలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటించారు. బస్తీలో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పై అంతస్తు వాళ్లకి మంచి నీళ్లు అందడం లేదని, కరెంట్ బిల్లులు మోయలేని భారంగా ఉన్నాయని వాటిని మాఫీ చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పేదలకు అందుబాటులో ఉండేలా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వారు కోరడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడుతానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తమ బస్తీకి వచ్చి తమ సమస్యలు తెలుసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ బస్తీ పర్యటనలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులుగా ఉండాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 15 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 132 – జీడిమెట్ల డివిజన్ శ్రీవెంకటేశ్వర కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా రూపొందించిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లెటర్ హెడ్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు గా ఉండి సమాజంలోని మంచి, చెడును యువతకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.ఎన్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు శంకరయ్య, సంయుక్త కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి రామచంద్రయ్య, సలహాదారులు ఆంజనేయులు, రామచందర్, వెంకటరమణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్



నాచారం, మే 15 ( నినాదం న్యూస్) : చర్లపల్లి డివిజన్ లో జోనల్ కమిషనర్ తో కలసి విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. చర్లపల్లి డివిజన్ లోని కుషాయిగూడ, నెహ్రూ నగర్, సాయి నగర్ కాలనీ, వాసవి శివ నగర్ కాలనీ, వైష్ణవి నగర్ కాలనీ, సోనియాగాంధీ నగర్ కాలనీ, సాయి కృష్ణ నగర్ కాలనీ, లోకమాత కాలనీల్లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, పార్కులు, కమిటీహాల్, డ్రైనేజీ పనుల గురించి జోనల్ కమిషనర్ హేమంత పాటిల్ కి ప్రత్యక్షంగా చూపించి వివరించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి పనులకు నిధులు కేటాయిస్తానని హామీ ఇవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ సరూప, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, బొడిగె ప్రభు గౌడ్, మైలారం బాల్ నరసింహ, ఎస్.రాజు గౌడ్, భాను చందర్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లలకు విద్యా బోధన

- వారిని చదువు వైపు దృష్టి మళ్లించాం
- విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, మే15(నినాదం న్యూస్) : జిల్లాలోని సుమారు 500 మంది వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలల్లో విజయవంతంగా విద్యాబోధన పూర్తి చేయనున్నామని, కార్మికుల పిల్లలందరినీ చదువు వైపు ఆకర్షించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు, ఉపాధ్యాయులు, యజమానులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వలస కార్మికుల పిల్లలు చదువుకు దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన చేయాలని నిర్ణయించామని అన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటి వారం నుండి బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టి యజమానుల సహకారంతో వీరికి కావలసిన రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, యూనిఫామ్ అందించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్ ఇప్పించామని అన్నారు. డెంటిస్ట్ ద్వారా వైద్య పరీక్షలు చేయించామని చెప్పారు. ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం ఒరిస్సా నుండి పుస్తకాలు తెప్పించి ఇచ్చామని అన్నారు. బ్యాగు స్టేషనరీ, పుస్తకాలు అందజేశామని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేశామని అన్నారు. స్వీయ రక్షణ శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు. ఈనెల 24 వరకు తరగతులు ఈ పిల్లలకు కొనసాగుతాయని, చివరి పరీక్ష నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇటుక బట్టి యజమానుల సంఘం అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయంలో ఘనంగా మహా కుంభాభిషేక పూజలు

- ప్రత్యేక పూజలో పాల్గొన్న దంపతులు



జమ్మికుంట, మే 15 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో మహా కుంభాభిషేక సహిత చండీ యాగం ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ప్రత్యేక పూజలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో మహా కుంభాభిషేక ఉత్సవాలలో భాగంగా గురువారం వేద పండితులు మండలేముల కపర్తి శర్మ, ఎల్లబాక ప్రసాద్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ, వసంత్ శర్మ రతన్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్థాపిత దేవత పూజలు, స్థాపిత దేవత హెూమములు, చండీ రుద్ర నవగ్రహ మహాలక్ష్మి యోగములు నిర్వహించారు. సాయంత్రం శ్రీశ్రీశ్రీ సచితానంద సరస్వతి మహాస్వామి గురువుగారి శోభాయాత్ర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో ఎలబాక వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి వైభవం పై ప్రవచనాలను చదివి వినిపించారు. సంతోష్ మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు సందర్భంగా దంపతులు హెూమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి ఈటలకు లేదు

- యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ సజ్జు



జమ్మికుంట, మే 15 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి సారధ్యంలో సుపరిపాలన కొనసాగుతుందని అది మింగుడు పడని కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ సజ్జు అన్నారు. గురువారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ కు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసని అన్ని తెలిసినా నేడు బిజెపి అధిష్ఠానం మెప్పు కొరకు కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో 17 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుంటే ప్రభుత్వాన్ని బధనం చేసే విధంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యమంత్రి పై మంత్రులపై మాట్లాడడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత మైతే నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ ను తిరగనివ్వం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్టీ సెల్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య జమ్మికుంట పట్టణ 15వ వార్డు అధ్యక్షులు మహిసా సురేష్ యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్ రోమాల రాజకుమార్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల మహేష్ పాతకాల ప్రవీణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బడి బాట కార్యక్రమం

- ఎంఈఓ ఛత్రు నాయక్



హుజూర్ నగర్(గరిడేపల్లి)మే15(నినాదంన్యూస్) : ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకే ఉన్నత చదువు,అనుభవం ఉంటుందని,నాణ్యమైన విద్య బోధించడంలో వారు ముందుంటారని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అన్ని సౌకర్యాలు ఉంటాయని ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్,వర్క్ బుక్స్ పలు రకాల అలవెన్స్ కల్పిస్తుందన్నారు. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఉపాధ్యాయులతో పాటు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు రవి,శ్రీను, నాగయ్య,పిడి సైదిరెడ్డి, పుష్పలత, విజయలక్ష్మి,రేణుక, సిఆర్పి అశోక్ కుమార్, రామకృష్ణ, గ్రామస్తులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు సైనిక్ స్కూళ్లను మంజూరు చేయాలి

- తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



కరీంనగర్, మే15(నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో నాలుగు సైనిక్ స్కూళ్లను మంజూరు చేయాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ కోరారు. అలాగే తెలంగాణకు సైనిక్ స్కూల్ల విషయంలో కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రక్షణ శాఖ మంత్రికి లేఖ రాయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. బండి సంజయ్ కుమార్, వెంటనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నాలుగు సైనిక్ స్కూళ్లు ఇచ్చేవరకు తీవ్రంగా కృషి చేయాలని కోరుచున్నాము. ఎందుకంటే తెలంగాణలో ఎంతోమంది విద్యార్థులు చదువుకొని ఎంతో ఉన్నత స్థాయిలో ఉండటానికి ఆ సైనిక్ స్కూళ్లు ఉపయోగపడతాయి కనుక కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తప్పకుండా ఆ స్కూళ్లు వచ్చేవరకు కృషి చేయాలని తెలంగాణలోని తల్లిదండ్రుల, విద్యార్థుల పక్షాన కోరుచున్నాం. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సైనిక్ స్కూల్ల ను మంజూరు చేసి తెలంగాణ ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు నష్టం జరగకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని సైనిక్ పాఠశాలను మంజూరు చేయాలని కోరారు.

## అజాతశత్రువుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- ఈటలను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదు
- బీజేపీ నేత సింగిరెడ్డి తిరుపతిరెడ్డి
- ఇల్లంతకుంటలో కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం
- నినాదం కథనంతో కదిలిన బిజెపి శ్రేణులు




జమ్మికుంట, మే 15 (నినాదం న్యూస్) : మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ నాయకులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేత ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. గత మూడు రోజుల క్రితం ఈటల రాజేందర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి బిసి నేత అని కాకుండా రెడ్డి వర్గంతో పోలుస్తూ అవహేళనగా మాట్లాడి అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వారికి అంతే గట్టిగా ఈటెల రాజేందర్ సమాధానం చెప్పడంతో ఈ సందర్భంగా పలుచోట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇదే విషయంపై స్థానిక బిజెపి నేతలు స్పందించడం లేదని నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఇల్లంతకుంట మండల మాజీ బిజెపి అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ, అజాతశత్రువుగా పేరుపొందిన ఈటెల రాజేందర్ ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదని రాష్ట్రంలో ప్రజలకు సుపారి పాలన అందించడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బీసీ నేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఈటెల రాజేందర్ ను విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఈటెల రాజేందర్ ప్రజల హృదయాలలో గూడు కట్టుకొని ఉన్నారని ఈటల రాజేందర్ ఒక పిలుపునిస్తే కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరగకుండా అడ్డుకుంటామని అన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నాను అంటూ ప్రజల వద్దకు వచ్చే నాయకుడు ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనిషి ఈటల రాజేందర్ అని వారు కొనియాడారు. సారీ ఇలాంటి ఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మొదలుపెడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,కొత్త శ్రీనివాస్,కంకణాల సురేందర్ రెడ్డి,గురుకుంట్ల సాంబయ్య, ఎండి షఫీ ఖాన్,శీలం శ్రీనివాస్,కందాల రాజేందర్,గుత్తికొండ రాంబాబు,మట్ట పవన్ రెడ్డి, బక్కతట్ల రాజయ్య,ఉప్పు దుర్గన్న,మట్ట బాల్ రెడ్డి,బండి రాజు, దురిశెట్టి ఓంకార్,చదువు సాయి రెడ్డి, కళాల సంజీవ్,తుపాకుల సతీష్,జోడు సంపత్,నూనె శివ, బక్కతట్ల రాకేష్,కమ్మగోని అజయ్, బీనవేని అనిల్,మట్ట సుధాకర్ రెడ్డి,తిప్పరబోయిన సమ్మయ్య,నర్రా మధుకర్ రెడ్డి,శ్రావణ్,మేకల మురళి,అశోక్, సంజీవ్,చంద్రమౌళి, రవి,స్వామిదాసు,తదితరులు పాల్గొన్నారు.

## ఈటలను విమర్శిస్తే సహించేది లేదు

- ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేసే నాయకుడు ఈటల రాజేందర్
- కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు
- 'నినాదం' కథనానికి స్పందించిన బీజేపీ నేతలు



జమ్మికుంట, మే 15 (నినాదం న్యూస్) : మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ నాయకులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేత సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు. ఈటెలపై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే స్థానిక బిజెపి నేతలు స్పందించడం లేదని నినాదంలో వచ్చిన కథనానికి స్పందించిన బిజెపి నాయకులు గురువారం పలుచోట్ల నిరసనలు వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మను దహనం చేశారు. జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జమ్మికుంట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం చేసి ఈటల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఏ బిడ్డకు కష్టమొచ్చినా అన్నాన్ని పిలిస్తే నేను ఉన్నాను అంటూ స్పందించే మంచి మనసున్న బీసీ నేత ఈటెల రాజేందర్ ను పట్టుకొని రెడ్డిగా సంబోధిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతను మందలించాల్సిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆయనకు మద్దతు పలుకుతూ ఈటలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని వారన్నారు. అజాతశత్రువు గా పేరు ఉన్న ఈటెల రాజేందర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో ఏ రోజు కూడా వెనకడుగు వేయలేదని ఈరోజు హుజరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉంది అంటే అది ఈటల రాజేందర్ చలవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మునిసిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజు బిజెపి మహిళ అధికార ప్రతినిధి రామారెడ్డి సట్ల సునీల్ గౌడ్,గండికోట సమ్మయ్య,ముకుంద సుధాకర్,అహ్మద్ పాషా,అప్పం మధు,పరశురాం గౌడ్, విజయ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,మల్లికార్జున్,రాకేష్ గౌడ్,పసునూటి శివ,చిలుక హరీకుమార్, వీణవంక శివ,వెంకటేష్, రవీందర్,రాములు, గంగ భవాని, సమ్మయ్య,రాజు, సమిరెడ్డి బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దళితులపై ప్రేమ ఉంటే దళితున్ని సీఎం చేయి

- రాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారం
- కొప్పుల ఈశ్వర్ మాజీ మంత్రి బీఆర్ఎస్




కరీంనగర్, మే15(నినాదం న్యూస్) : పీసీసీ అధ్యక్షుడి గా మహేష్ కుమార్ గౌడ్ ని చేశారు మమ్మల్ని అడిగి చేశారా అని కొప్పుల అన్నారు. గురువారం రోజున తన నివాసం లో విలేకరుల తో మాట్లాడుతూ, మహేష్ గౌడ్ ని పిసిసిఅధ్యక్షులు గా ఎందుకు పెట్టారు దళితుడి కి ఎందుకు ఇవ్వలేదు అని మేము అడిగామా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేసే పార్టీ అని తెలిపారు. అట్లాగే ఎవరైతే తెలంగాణ ప్రజలకు ఎక్కువ మేలు జరుగుతుందో వారినే బీఆర్ఎస్ ఎంచుకుంటుందాని అన్నారు. దళిత ముఖ్యమంత్రి అన్నది 2014 కి ముందు మేము అధికారం లోకి రాలేదు విజయ రామారావు ను బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా నియమించాం. వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్నిఅభివృద్ధి చేసే విజన్ ను సిద్ధం చేసుకున్న కేసీఆర్ సీఎం అయితేనే మంచిదని అనుకుని పార్టీ తెలంగాణ ముక్త కంఠం తో నిర్ణయం తీసుకుంది అందుకే దళితుడు సీఎం కాలేదని. కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాహుల్ నాయకత్వం లో పని చేద్దాం. అని రేవంత్ అంటారే తప్ప ఖర్గే నాయకత్వం గురించి మాట్లాడతారా . కులగణన రాహుల్ చెప్తే చేశాం అంటాడు, తప్ప ఖర్గే సూచనలతో అని ఎప్పుడైనా రేవంత్ అన్నాడా దామోదర సంజీవయ్య, జగ్జీవన్ రామ్, ఖర్గే లు మాత్రమే ఏఐసీసీ అధ్యక్షులుగా ఉన్నారు, వీరి పదవి కాలం ముష్టి మూడేళ్లు మాత్రమే. అని జనం మార్పు కోరుకున్నారు కాబట్టి మీరు అధికారంలోకి వచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి దమ్ముంటే దామోదర రాజనరసింహ ను లేదా వివేక్ వెంకటస్వామి లను ముఖ్యమంత్రిని చేయండి..అని కాంగ్రెస్ ప్రభుత్వం ను కోరాడు. కెసిఆర్ గక్యాబినెట్ లో నేను చీఫ్ విప్ గా, మంత్రి గా పని చేసిన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయరు కానీ,మా నాయకుడు కెసిఆర్, పార్టీ బిఆర్ ఎస్ మేము మా నాయకుడు అడుగు జాడల్లో నడుస్తాం, అనికాంగ్రెస్ పార్టీ లో నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీ కి వెళ్లి లాబింగ్ చేయాల్సిందే, అని కొప్పుల ఈశ్వర్ అన్నారుకాంగ్రెస్ పార్టీ లో మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మంత్రి వర్గ విస్తరణ చేస్తే, తన ముఖ్యమంత్రి పదవికి ఎసరు వస్తుందని బయపడుతున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆరఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మైఖేల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ అనుమతి రావడంపై బీజేపీ శ్రేణుల హర్షం

- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్, మే15(నినాదం న్యూస్) : కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, గురువారం రోజున యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు , లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పారు. ప్రధానంగా 120 మంది విద్యార్థులతో రెండు సెక్షన్లు ఎల్ఎల్ బి కోర్సుకు, ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇది లా విద్యను అభ్యసించే వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం మేలు చేసే విషయమన్నారు. ముఖ్యంగా గతంలో శాతవాహన వర్సిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ, వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారని, ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టు కుని ఢిల్లీ లో న్యాయ శాఖ మంత్రి ని కలవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , లీగల్ సేల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి,బండారి శ్రీనివాస్ ,చంద్రపాటి కిరణ్ కుమార్ ,తిరునహరి ప్రవీణ్ కుమార్ ,ఆంజనేయులు,ఎస్ .దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ ,చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, అడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందించిన జీపీ కార్మికులు



జమ్మికుంట, మే 15 (నినాదం న్యూస్) : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక,,సమ్మెలో,, మండలంలోని కార్మికులందరూ సార్వత్రిక సమ్మేలో పాల్గొంటారని ఎంపీడీవో కి సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి, దేశంలోని కార్మిక వర్గానికి నష్టం చేసే విధంగా, కేంద్ర ప్రభుత్వం చట్టాల సవరణ చేస్తుందని దీనిని కార్మిక సంఘాలు అన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే అంతవరకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, అధ్యక్షులు ఎండిగా రవీందర్రావు యూనియన్ మండల కార్యదర్శ లద్దు నూరి కుమార్, మండల కోశాధికారి మేక మల్ల రాము, కమిటీ సభ్యులు, రాజయ్య, సంపత్, తిరుపతి, రవి, మైపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



భీమదేవరపల్లి మే 15(నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీ నగర్ గ్రామంలో అంబేద్కర్ పొదుపు సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని సంఘ సభ్యులు గురువారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఈనెల 23,24,25 తేదీల్లో గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్, మద్యానికి బానిసై వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అందుకోసమే యువతను క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్థాయిలో కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నాలుగో బహుమతి రూ.5 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని సంఘ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

## పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన కలెక్టర్



ఖమ్మం, మే 15(నినాదం న్యూస్): జిల్లాలో పలు అభివృద్ధి, నిర్మాణాల పనులకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టే నూతన నిర్మాణాలకు స్థల సేకరణ కోసం పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పువ్వాడ ఉదయ్ నగర్ గుట్ట పైకి ఎక్కి అనువైన స్థలం, రహదారికి మార్గాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జింకలతండా, పువ్వాడ ఉదయ్ నగర్ ల పూర్తిస్థాయి స్థలాల మ్యాప్ లను సిద్దంచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

### కొలెస్ట్రాల్ సమస్యతో
## బాధపడుచున్నారా?



.ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిలో కనిపిస్తోంది.. శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణం పెరగడం వల్ల ఊబకాయంతోపాటు బీపీ, గుండె సమస్యల బారిన పడే అవకాశం ఉంది..అంతేకాకుండా హై కొలెస్ట్రాల్ వల్ల పలు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంది. వాస్తవానికి మన శరీరానికి మంచి కొలెస్ట్రాల్ చాలా ముఖ్యం.. ఇది ఆరోగ్యకరమైన కణాల ఏర్పాటుకు సహాయపడుతుంది. కానీ, చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరిగితే.. ఎన్నో రక్తంలో అధిక స్థాయి కొలెస్ట్రాల్ పెరిగితే.. కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తాయి. రాత్రిపూట అధిక అలసట, బలహీనత, ఛాతీ నొప్పి, చేతులు, కాళ్ళలో జలదరింపు, కండరాల నొప్పి, తిమ్మిరి, కళ్ళ దగ్గర పసుపు కొవ్వు పేరుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రధాన కారణం అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, తప్పుడు ఆహారపు అలవాట్లు. మీరు దానిని సకాలంలో నియంత్రించకపోతే, గుండెపోటు, స్ట్రోక్ కారణంగా అకాల మరణం సంభవించే ప్రమాదం పెరుగుతుంది.

కొలెస్ట్రాల్ లక్షణాలను గమనించిన వెంటనే మీరు మీ ఆహారంలో చేర్చుకోవాల్సిన 5 నల్ల ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**బ్లాక్ బీన్స్..**
.బ్లాక్ బీన్స్‌లో ఫైబర్, ప్రోటీన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వాటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ కూడా బలపడుతుంది. దీనివల్ల శరీరం సులభంగా నిర్విషీకరణ చెందుతుంది.

**బ్లాక్ బెర్రీలు (నేరేడు పండ్లు)..**
.నేరేడు పండ్లలో విటమిన్ సీ, ఆంథోసైనిన్‌లు ఉంటాయి.. ఇవి ఒక రకమైన యాంటీఆక్సిడెంట్. బ్లాక్ బెర్రీలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుందని, రక్తపోటును కూడా నియంత్రి స్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.

**నల్ల నువ్వులు..**
.నల్ల నువ్వులలో ఉండే సెసామోలిన్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది. నల్ల నువ్వులు ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**నల్ల ద్రాక్ష..**నల్ల ద్రాక్షలో రెస్వెరాట్రాల్ ఉంటుంది.. ఇది రక్తం గడ్డకట్టే ప్రక్రియను నిరోధిస్తుంది.

### ఎన్నో రోగాలకు దివ్యౌషధం
# ఈ లిచి ఫలం





### ఏడాదికి ఒక్కసారైనా తినాల్సిందే!

.లిచీ పండు.. దాని పేరు మాదిరే చిన్నగా ఉన్నప్పటికీ, దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. ఈ పండ్లు తినడానికి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మంచి పోషకాలను కూడా అందిస్తాయి.అందువల్ల ప్రతిరోజూ లిచీ పండు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతేకాకుండా ఈ పండ్లు శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తాయి. ఇవి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఈ పండ్లను తినవచ్చు. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

.ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది తెల్ల రక్త కణాలను, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఫలితంగా వైరస్‌లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్‌ఫెక్షన్‌లను నివారించవచ్చు.

.లిచీలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని కణాలను రక్షిస్తాయి. అవి ఫ్రీ రాడికల్స్ ద్వా రా కణాలు బలహీనపడకుండా నిరోధిస్తాయి.

.ఈ పండు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్య సంకేతాలను ఆలస్యం చేయడంలో సహాయపడుతుంది.

.లిచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. జీవక్రియ సాధారణంగా ఉంటుంది.

.లిచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించేస్తాయి. రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

.ఈ పండ్ల వినియోగం గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది.

.ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇవి మంచి ఎంపిక. ఈ పండ్లు ఆకలిని నియంత్రించడంలో, శక్తి స్థాయిలను నిర్వహించడంలో కూడా సహాయపడతాయి.

.వేసవిలో వచ్చే డీహైడ్రేషన్ సమస్యలకు లిచీ గొప్ప పరిష్కారం. ఇందులో అధిక నీటి శాతం, ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. అలసటను నివారిస్తుంది.

.లిచీలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై పేరుకుపోయిన మురికిని తొలగించి దాని మెరుపును పెంచుతుంది. ఇది మొటిమలు, ఇతర చర్మ సమస్యలను తగ్గిస్తుంది

# పాలబువ్వ మీకూ ఇష్టమా..?

### ఇకపై తినే ముందు
### ఈ విషయం గుర్తుంచుకోండి..

.ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి.మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడు తుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి



తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి.

పాలు, అన్నం కలిగి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.. సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది.

**.ఎవరికి మంచిది కాదు?**
పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.




### సాలరీ అకౌంట్‌తో
## ఎన్ని ప్రయోజనాలో?



.చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి.వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొందుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు.

**సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు:**
.ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు.

**ఓవర్‌డ్రాఫ్ట్:**
.సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు.

**బీమా కవరేజ్:**
.చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.

**ఉచిత సేవలు:**
.చాలా బ్యాంకులు జీతం ఖాతాలపై వంటి సేవలను ఉచితంగా అందిస్తున్నాయి. దీన్ని ఉపయోగించడానికి మీరు ఎటువంటి ఛార్జీ లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

**తక్కువ వడ్డీకి రుణం:**
.మీకు జీతం ఖాతా ఉంటే చాలా బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందిస్తాయి. దీనికి కారణం ఆ వ్యక్తి జీతం ప్రతి నెలా అతని ఖాతాలోకి వస్తుంది. అంటే వారికి స్థిరమైన ఆదాయం ఉంటుంది. స్థిరమైన ఆదాయ వనరు ఉన్న వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఇష్టపడతాయి.

### ఇందులో నెలకు రూ.5000 ఇన్వెస్ట్ చేస్తే
# కోటి రూపాయలు!

.ప్రతి ఒక్కరికి లక్షాధికారి కావాలనే కోరిక ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని మార్గాల ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. కొన్నింటిలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే మంచి రాబడి పొందవచ్చుంటున్నారు నిపుణులు.అది చాలా చిన్న మొత్తం అయినప్పటికీ, అది కూడా ప్రతి నెలా మీరు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. ఇప్పుడు మీరు లక్షాధికారి ఎలా అవుతారో మరింత తెలుసుకుందాం.

.ప్రతి వ్యక్తి తమ నెలవారీ ఆదాయంలో కొంత భాగాన్ని ఆదా చేసి మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టాలి. మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవచ్చు. మీరు మంచి లాభాలను కూడా పొందవచ్చు. పెట్టుబడి పెట్టడానికి ప్రజలకు అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది పోస్ట్ ఆఫీస్ పథకాలలో పెట్టుబడి పెడితే, చాలామంది బ్యాంక్‌లలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్ లలో పెట్టుబడి పెట్టడం ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందుతోంది.

మ్యూచువల్ ఫండ్లలో SIP పెట్టుబడికి మంచి ఎంపిక. .ఈ రోజుల్లో చాలా మంది మ్యూచువల్ ఫండ్ SIPలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతున్నారు. మరోవైపు మీరు చాలా కాలం పాటు మ్యూచువల్ ఫండ్



SIPలలో క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, మీరు కోట్ల రూపాయల నిధులను కూడబెట్టుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో దీర్ఘకాలిక పెట్టుబడి సిప్ ద్వారా గరిష్టంగా 12 శాతం రాబడిని పొందవచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ పథకం. అటువంటి సందర్భంలో మార్కెట్‌ను బట్టి రాబడి కూడా హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

5000 సిప్‌తో కోటి రూపాయలు:
.మీరు మ్యూచువల్ ఫండ్‌లో నెలకు రూ. 5000 దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెడితే, మీరు రూ. 1 కోటి వరకు నిధిని కూడబెట్టుకోవచ్చు. దీని కోసం, మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టాలి. మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5,000 పెట్టుబడి పెడితే మీరు మొత్తం రూ. 16,20,000 పెట్టుబడి పెడతారు. 12 శాతం రేటుతో మీరు 27 సంవత్సరాల తర్వాత మొత్తం రూ. 1,08,11,565 నిధిని అందుకుంటారు. దీనిలో మీకు మొత్తం రూ. 91,91,565 లాభం లభిస్తుంది.

.టాప్-అప్ SIP సాధారణ SIPకంటే భిన్నంగా ఉంటుంది. మీరు వరుసగా 20 సంవత్సరాలు లో ప్రతి నెలా రూ. 10,000 పెట్టుబడి పెడితే, మీరు %ాూ%లో మొత్తం రూ. 24 లక్షలు పెట్టుబడి పెడతారు. మీరు 12 శాతం రాబడిని పొందితే 20 సంవత్సరాల తర్వాత మీకు మొత్తం రూ. 99.91 లక్షలు లభిస్తాయి. దీనిలో మీకు రూ. 75.91 లక్షల లాభం లభిస్తుంది.

### మెరుగైన ఏసీతో వచ్చే
## టాప్ కార్లు ఇవే..!

.క్యాబిన్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రూపొందించారు. కారు మొత్తం కూలింగ్ సమానంగా పంపిణీ చేయడానికి శక్తివంతమైన ఎయిర్-కూలింగ్ వ్యవస్థను ఉపయోగిస్తుంది.అదనపు సౌకర్యం కోసం ముందు, వెనుక భాగంలో వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఎంపిక ఈ కారు ప్రత్యేకత. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలను అందిస్తుంది. 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్, 1.2 లీటర్ సీఎన్‌జీ ఇంజన్లతో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ప్రామాణిక ధర రూ.6.83 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది.హ్యుందాయ్ క్రెటా డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో వస్తుంది. ఈ కారులో డ్రైవర్, ఫ్రంట్ ప్యాసింజర్ స్వతంత్రంగా ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవడానికి అనుమతిస్తుంది. క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత కోసం మల్టీ-ఎయిర్ మోడ్, ఫైన్ డస్ట్ ఇండికేటర్ వంటి లక్షణాలు ఉన్నాయి. కుడి వైపు వెంట్స్, ముందు ప్రయాణీకుల వెంట్, అంతటా గాలి ప్రవాహం కోసం వెనుక వరుస వెంట్స్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ. 11.10 లక్షల (ఎక్స్-షోరూమ్) గా ఉంది. హెరీండా అమేజ్ మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ ఏసీ వెంట్లతో కూడిన క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వ్యవస్థలో రీసర్క్యులేషన్, ఫ్రెష్ ఎయిర్ మోడ్స్ ఉన్నాయి. మెరుగైన గాలి నాణ్యత కోసం పీఎం 2.5 ఎయిర్ ప్యూరిఫైయర్ కూడా ఉంది. హెరీండా అమేజ్ ధర రూ. 8.09 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభ మవుతుంది.మహీంద్రా ఎక్స్‌యూవీ 700 డ్యూయల్ జోన్ సామర్థ్యాలతో కూడిన ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో డ్రైవర్‌తో కో ప్యాసింజర్ కూడా వారి ప్రాధాన్యత ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేసుకోవచ్చు. అదనపు సౌలభ్యం కోసం ఈ ఎస్‌యూవీ ముందు భాగంలో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. ఈ కారు రెండు ఇంజన్ ఎంపికలతో వస్తుంది. 2.0-లీటర్ పెట్రోల్, సీఆర్‌డీఈతో కూడిన 2.2 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారు ప్రారంభ ధర రూ.14.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). టాటా హారియర్ డ్యూయల్-జోన్ ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్‌తో ఆకట్టుకుంటుంది.

### జియో నుంచి రెండు అద్భుతమైన ప్లాన్స్

.జియో తన కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ ప్లాన్లు డేటా అవసరం లేకుండా కాల్స్, మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం రూపొందించింది.టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ ప్లాన్లు ప్రారంభించింది. దీనిలో అన్ని టెలికాం కంపెనీలు చౌక కాల్స్, SMSలతో రీఛార్జ్‌లను అందించాలని కోరాయి.

**.మొదటి ప్లాన్: రూ. 458:** ఈ ప్లాన్‌లో కస్టమర్లకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఇందులో అపరిమిత వాయిస్ కాలింగ్, 1000 ఉచిత ఎస్ఎంఎస్‌లు ఉన్నాయి. దీనితో పాటు, వినియోగదారులు డేటా అవసరం లేకుండా కాల్స్ చేయడం, ఎస్ఎంఎస్‌లు పంపడం మాత్రమే ఇష్టపడే వారికి ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనితో పాటు, ఈ ప్లాన్ భారతదేశంలోని ఏ నెట్‌వర్క్‌లోనైనా ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యాన్ని కూడా కలిగి ఉంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు 5 రూపాయలు.

**రెండవ ప్లాన్ రూ. 1958 :**
ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచిత ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో , జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే రీఛార్జ్ చేసుకోవాలనుకోని వారికి ఈ ప్లాన్ ప్రయోజనకరం.

# ఎండలతో కార్లకు తీవ్ర నష్టం..

.దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి.ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి.ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించు కోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణ ం



సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి.పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో షైజర్లను ఉపయోగించుకో వాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళ్లు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రస్తుత సంవత్సరం మరో 2500 ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరించాలి
- సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో 1500 ఎకరాల్లో విస్తరణ పూర్తి కావాలి
- రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, మే15 (నినాదం):** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ లక్ష్యాల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద ఉండదని,వరదలు వచ్చినా సమస్య ఉండదని,4 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని,తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు.క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 2025-26 సం,రంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని,750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీ.డీ.లు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని,ఆ రైతుల పోలాలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని,రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్,అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఆయిల్ పామ్

## బాల్య మిత్రుడికి బాసటగా నిలిచిన 2014-15 మిత్ర బృందం

- చిన్న వయస్సులోనే సామాజిక సేవలు
- అభినందిస్తున్న పట్టణ ప్రజలు

**సుల్తానాబాద్, మే 15 (నినాదం న్యూస్):** బాల్య మిత్రుడు నిట్టూరి నిఖిల్ కు బాసటగా నిలి చి 21 వేలు రూపాయలు ఆర్థిక చేయుత అందిం చి ,2014 -15 మిత్ర బృందం బాసటగా నిలిచారు. గురు వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఇటీ వల నిట్టూరి నిఖిల్ తండ్రి నిట్టూరి ఆనంద్ అనా రోగ్యంతో పరమపదించినారు. ఈ విషయం తెలిసిన నిఖిల్ ఎస్ ఎస్ సి 2014-15 బాల్యమి త్రులు చేయి చేయి కలిపి తమ వంతు సహాయం గా 21 వేలు రూపాయల ఆర్థిక చేయూతను అం దించి బాసటగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బాల్య మి త్రులు మంద శివ కుమార్ గౌడ్,ము త్యాల సా యి కుమార్, మీర్జా అక్రమ్, పెంట వేణు, కూకట్ల శ్రీ కాంత్, కేక్కర్ల రాకేష్, గౌస్, స ల్మాన్, మిట్టపల్లి శ్ర వణ్, తోట మధు, పూదరి సాయికుమార్, అ మ్ముల ప్రవీణ్, పోచంపల్లి మధు, ధర్మపురి నవీన్, గోపి, నల్లవెల్లి శ్రీకాంత్ తో పాటు తోటి స్నేహితురాళ్ళు పాల్గొ న్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్యాతం కుమార్



**మంథని, మే15 (నినాదం న్యూస్):** మంథని మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవ సారి క్యాతం కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా నూక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజు, కోశాధికారిగా కనుకుంట్ల పురుషోత్తం, అడిషనల్ సెక్రటరీగా ఆరే కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరకాల కోటేశ్వర్,సలహాదారుగా ఎం. శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్ ల నేతృత్వంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదని. డూప్లికేట్ మందుల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాపార పరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యూనియన్ వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, మెడికల్ దుకాణాల యజమానులు జె ఎస్ రెడ్డి. ఇల్లందుల రాము, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్ మండలాల కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు జిల్లా యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యం జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, మే15 (నినాదం న్యూస్):** స్వర్గీయ ముత్యం రమేష్ గౌడ్ జయంతి వేడుక లను గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీ ట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంద శ్రీని వాస్ గౌడ్, వేగోళం అబ్బయ్య గౌడ్,పులి రమేష్ గౌడ్,పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్,మంద అంజయ్య గౌడ్, కొ య్యడ శ్రీనివాస్ గౌడ్,వేముల కిరణ్ గౌడ్, అంత టి రమేష్ గౌడ్,గుర్రం సాయి వంశీ గౌడ్ తో పాటు గౌడ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరారైన దొంగ దొరికాడు




**మంచిర్యాల ప్రతినిధి, మే 15(నినాదం న్యూస్):** దొంగతనం కేసులో పట్టుబడి రిమాండ్ కు తరలిస్తుండగా పోలీసుల కళ్ళు కప్పి పారిపోయిన నిందితున్ని లక్షెట్టిపేట పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. గురువారం లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం. మావల మండలానికి చెందిన గజానంద్ చేడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తూ జీవనం గడుపుతున్నాడు. ఇటీవల నస్పూర్ లో దొంగతనం కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేయి రెండు రోజుల క్రితం లక్షెట్టిపేట జైలుకు తీసుకురాగా పోలీసుల నుండి తప్పించుకొని పారిపోయాడు. నిందితున్ని గురించి గాలిస్తుండగా గురువారం బస్టాండ్ సమీపంలో ఎస్సై గోపతి సురేష్ మరియు సిబ్బంది కలిసి పట్టుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.

# ఒకే కులం ఒకే సంఘంగా ఏకమవుదాం

- ఆగస్టు 30, 31న అమెరికాలో మున్నూరు కాపు మహా సభ
- రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య




**మంచిర్యాల ప్రతినిధి, మే15 (నినాదం న్యూస్) :** తెలంగాణలో అత్యధిక మంది ఉన్న మున్నూరు కాపులు ఒకే కులం.. ఒకే సంఘంగా ఐఖ్యతవుదామని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాంలు పేర్కొన్నారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 12 వేల గ్రామాలు, మున్సిపాలి టీలు, కార్పొరేషన్లు, జిల్లా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్న వారు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ ద్వారా కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నా రు. కేంద్ర ప్రభుత్వం జన గణనలో కుల గణనను చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల్లో అత్యధిక మంది ఉన్న మున్నూరు కాపులను ప్రభుత్వం తక్కువగా చూపించిం దని ఆరోపించారు. బీసీల్లో 18 శాతం మొదటి స్థానంలో ఉన్న తమను 5వ స్థానంలో చూపారని ఆరోపించారు. తెలంగా ణాలో 40 లక్షల మంది మున్నూరు కాపులున్నారని చెప్పారు. కేంద్రం కుల గణనకు నిర్ణయించ డం హర్షనీయమన్నారు. మున్నూరు కాపుల కు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయించలని డిమాండ్ చేశారు. ప్రోత్సాహక రుణాలు ఇవ్వలన్నారు. మున్నూరు కాపు ఆత్మగౌరవ భవనం నిర్మానానికి 10 కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణా క్యాబినెట్లో మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. జనాబా ప్రాతిపది కన తమకు వాటా అన్ని రంగాల్లో కల్పించ"లని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలం గాణా మున్నూరు కాపులకు పటేల్గా గెజిట్ విడుదల చేయాలన్నారు. అనంతరం అమెరి కాలో ఆగష్టు 30, 31న నిర్వహించే గ్లోబల్ మున్నూ కాపు సభ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు ఈ మహా సభలో కలుసుకోనున్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరు కుల సంఘంలో భాగస్వాములు కావాలని కోరరు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం మంచిర్యాల నియోజక వర్గం అధ్య క్షుడు పల్లె భూమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు గొంగల్ల శంకర్, కన్వీనర్ ఆకుల సత్తన్న, జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం, నస్పూర్ మండల సమన్వయ కమిటి సభ్యులు మైదం రామకృష్ణ, గుడాల మల్లేష్, రాళ్ళ బండి రాజన్న, పూదరి కుమా ర్, చెన్నూర్ నియోజక వర్గం ఇంచార్జి బోరి గం వెంకటేశం, నాయకులు బొడ్డు చిన్నయ్య, సమ్మయ్య, విశాల్, కర్నె శ్రీనివాస్ పల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

- మాజీ ఎంపీటీసీ మండల రమేష్

**సుల్తానాబాద్, మే15 (నినాదం న్యూస్) :** పారిశుద్ధకార్మికుని కుటుంబానికి మాజీఎంపిటిసి మండల రమేష్ ఆర్థిక చేయూతను అందించారు. సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వ హించిన కల్లేపల్లి శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగావారి కుటుంబానికిసాయంచేయా లనే సంకల్పం తో మాజీ ఎంపీటీసీ మండల రమే ష్ పలువురి దాతల వద్ద విరాళం సేకరించి గురు వారం వారి కుటుంబ సభ్యులకు 16 వేల రూపా యలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ నిరుపేద కు టుంబానికి చెందిన కల్లెపల్లి శంకర్ గత కొన్ని రోజులుగా కిందట అనారోగ్యానికి గురై చనిపోవ డం బాధాకరమని, గ్రామ ప్రజలకు తో అన్యోన్యం గా ఉండి గ్రామానికి తన సేవలను అందించారని, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. అలాగే సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియ జే శారు.



## ఈతకు వెళ్లిన యువకుడు మృతి

మృతుడు జై భీమ్ నగర్ గోదావరిఖని వాసిగా గుర్తింపు

**పెద్దపల్లి రూరల్, మే15 (నినాదం):** జూలపల్లి మండలం ముప్పిరి తోట గ్రామ శివారులోగల బావిలో ఈతకు వెళ్లిన యువకుడు మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే, ముష్కి రాజీవ్ గాంధీ తండ్రి పోచ మల్లు వ,36 సం,రాలు కులము ఎస్సీ మాల జై భీమ్ నగర్ గోదావరిఖనికి చెందిన ఇతడు తేదీ 14 బుదవారం రోజున తన స్నేహితులతో కలిసి ముప్పిరి తోట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి జాతరకు వచ్చాడు. సరదాగా వ్యవసాయ బావిలో ఈత కొట్టడానికి ప్లాస్టిక్ డబ్బా తో బావిలో దిగగా ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. గురువారం రోజున వ్యవసాయ బావిలో నుండి మృతదే హంను వెలికి తీసి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.అనంతరం మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.



## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- రూ.కోటి 40 లక్షలు కలెక్టర్ నిధులు మంజూరు

**సుల్తానాబాద్, మే 15(నినాదం న్యూస్):** విద్యార్థులు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశా లలో అదనపు తరగతి గదుల ఏర్పాటు అనే వి షయం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు దృష్టికి రాగా వారు సత్వరమే స్పందించి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ని నిధులు మంజూరు చేయమని కోరగా జిల్లా కలెక్టర్ రూ. 1.40 కోట్ల నిధులు మంజూరు చేయడం చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండా లని అదనపు గదుల నిర్మాణం చేపట్టడానికి నిధు లు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, మే15(నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

జిల్లా కలెక్టర్ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని గురువారం తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని దయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హోమియో సెంటర్,ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్,మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ ల, 2డి ఎకో రూం, వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు.మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.నూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,మే15(నినాదం) :** పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం సందర్శించి సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అన్నారు. భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తాహసిల్దార్ యాకన్న, డిప్యూటీ తాసిల్దార్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కటౌట్లలో పొరపాటుకు ప్రచార సంస్థ బాధ్యత వహించాలి



**మంథని మే 15 (నినాదం న్యూస్):** సరస్వతీ నది పుష్కరాలు 2025 సంద ర్భంగా కాళేశ్వరం లో ఏర్పాటు చేసిన కటౌట్లలో ఏదేని పొరపాటు చోటు చేసుకున్నట్లయితే ఆ భాధ్యత వాటిని ఏర్పాటు చేసిన ప్రచార సంస్థదే అని, ప్రచార సంస్థ బాధ్యత వహించాలని గురువారం టిపిసిసి ఎన్నికల కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రచార సంస్థ ఏర్పా టుచేసిన కటౌట్ లో పొరపాటు ప్రభుత్వ పెద్దలది కాదు, దీనిని భూతద్దం లో చూపడం మంచిది కాదని ఆయన తెలిపారు. పొరపాటును సరిదిద్దమని ఆదే శించడం జరిగిందని, ప్రభుత్వ యంత్రాంగం పొరపాటును సరిదిద్దుతుంది. ఈ పొరపాటుకు మేము కూడా పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నామని ఆయన తెలిపారు.

## అమెరికాలో తైక్వాండో క్రీడలో రానిస్తున్న మంథని వాసి

- ఒలంపిక్స్‌లో పాల్గొనడమే నా లక్ష్యం
- తైక్వాండో క్రీడాకారిణి వరహాల ఆరీణి



**మంథని మే 15 (నినాదం న్యూస్):** అంతర్జాతీయ క్రీడల్లో మంచి పేరున్న తైక్వాండో క్రీడలో అమెరికాలోని నార్త్ కరోనియాలో స్థిరపడిన మంథని వాసి వరహాల ఆరీణి మంచి గుర్తింపు సాధించడం విశేషం. ఈ సందర్భంగా వరహాల ఆరీణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి తైక్వాండో నేర్చుకుంటుందని ఆమె తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కర్రసాము ఎంత ముఖ్యమైనదో క్రీడనో, ఇతర దేశాలలో మార్షల్ ఆర్ట్స్ అంతే ముఖ్యమైన క్రీడా అని ఆమె పేర్కొన్నారు. తైక్వాండో చేస్తే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుందని తైక్వాండో అన్నది ఒక ఒలింపిక్ స్పోర్ట్ ఈవెంట్ గా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చాలా సేపు కూర్చుంటే, కాళ్ళకు మంచిది కాదని అందుకే తైక్వాండో చేస్తే మన వివిధ శరీర భాగాలకు మంచిదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. తైక్వాండో దక్షిణ కొరియాలో పుట్టిన క్రీడ అని నేను ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు కలిగిందని ఆమె వెల్లడించారు. తైక్వాండో లో మాకు కిక్స్, పంచెస్, పుమ్సె లతో పాటు మాకు రోజు వ్యాయామాలు చేయిస్తున్నారని ఆమె తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి తైక్వాండో నేర్చుకుంటున్నానని తైక్వాండో శరీరానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఆమె తెలిపారు.తైక్వాండో చేస్తే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. తైక్వాండో లో కిక్స్, పంచెస్, పుమ్సె లతో పాటు మాకు రోజు వ్యాయామాలలో పూర్తిస్థాయి శిక్షణ పొందుతున్నానన్నారు. ఇంకా ఈ క్రీడలో ఎన్నో నైపుణ్యాలను పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన తర్వాత ఒలింపిక్స్ లో పాల్గొనే ఆకాంక్ష ను ఆమె వ్యక్తం చేశారు. ఆరిణి క్రీడల్లో మంచి పేరు పెట్టదు తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## రైతు వేదికను ధ్వంసం చేసి విలువైన వస్తువులను ఎత్తుకెళ్లిన దుండగులు





**నేరేడుచర్ల మే15(నినాదం న్యూస్) :** నేరేడుచర్ల క్లస్టర్ పరిధిలోని జనాలదిన్నె గ్రామంలోని రైతువేదిక తలుపులు పగలగొట్టి, పెద్ద టేబుల్,బీరువాను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని నేరేడుచర్ల వ్యవసాయ అధికారి జావేద్ గురువారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతవారం రైతు వేదికను సందర్శించినప్పుడు అందులో టేబుల్,బీరువా ఉన్నదని పేర్కొన్నారు.గతంలో ఒకసారి రైతు వేదిక తలుపులు పగలగొట్టి చైర్స్,ఫ్యాన్లు,ట్యూబ్ లైట్స్,కరెంటు మీటర్ వైర్,ఫైల్స్ దొంగిలించగా గతం లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు.విచారణ జరుగుతున్న నేపథ్యంలో పగులగొట్టిన తలుపులను చాలాసార్లు రిపేర్ చేపించి పెట్టినప్పటికీ ప్రతిసారి తలుపులు పగలగొడుతున్నారని,నిందితులను పట్టుకొని చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో గందరగోళం

**మహాదేవపూర్ మే 15, ( నినాదం న్యూస్):** అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలలో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం చేరుకొని సరస్వతి పుష్కర ఘాట్ వద్దకు రాగానే దళిత ఎంపీ గడ్డం వంశీకృష్ణ పై వివక్ష చూపుతూ కనీసం ఫ్లెక్సీలలో ఎంపీ ఫోటోలు ప్రచురించలేదంటూ ఎంపీ వర్గీయులు ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. దాంతో అక్కడే ఉన్నపోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ లీడర్లను చదరగొట్టి స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి పర్యటనలు కొద్దిసేపు గందరగోళం జరిగింది.



# సర్కారు బడిలో చదువు.. సర్కారు ఆఫీస్‌లో కొలువు..

- నీటిపారుదల శాఖ ఏఈగా రైతు బిడ్డకు ఉద్యోగం
- ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గాజుల పల్లవి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రస్తుత పరిస్థితుల్లో సర్కారు కొలువు సాధించాలంటే ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నిరంతరం కష్టపడి చదివి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటేనే సాధించడం సులభతరం కాదు.కానీ సర్కారు బడిలో చదివి ప్రభుత్వ ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ కొలువు సాధించిందో రైతుబిడ్డ...వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గాజుల పల్లవి నీటిపారుదల శాఖ ఏఈగా ప్రభుత్వ కొలువు సాధించింది. పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గాజుల రజిత రాజనర్సయ్య దంపతులకు ఒక కుమార్తె, ఒక కుమారుడు సంతానం.... కుమార్తె కుమారుడిని చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించారు ఆ దంపతులు. ప్రస్తుతం పల్లవి గ్రూప్ ఫోర్ ములుగు ఆర్డీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ జల సౌదాలో నీటిపారుదల శాఖలో ఏఈగా అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ అందుకున్నారు. చిన్నతనం నుండే చదువుపై ఆసక్తి కనబరిచిన పల్లవిని ఏమాత్రం ఆటంకం లేకుండా నిర్విరామంగా నిర్విఘ్నంగా చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. కాగా పల్లవి నర్సాపూర్ స్కూల్లో ఐదవ తరగతి వరకు చదివించగా అప్పటి స్కూల్ ఉపాధ్యాయుడు గోవింద్ రాజ్ కుమార్ సహకారంతో మడికొండలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించింది. అనంతరం ఇంటర్ విద్యను కరీంనగర్ ప్రభుత్వ ఇంటర్ కళాశాలసోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఎంపీసీ పూర్తి చేసి వృత్తి విద్యా కోర్స్ బీటెక్. ఈఈఈ వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో పూర్తి చేసింది.

అనంతరం పట్టు వదలకుండా నిరంతరం చదివి తన జీవిత లక్ష్యంగా టిఎస్పిఎస్ నిర్వహించిన గ్రూప్ ఫోర్ లో జూనియర్ అసిస్టెంట్ గా నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగం సంపాదించింది. లక్ష్య సాధనకు ఏదీ అడ్డు కాదని, పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని పల్లవి చెబుతుంది. రైతు కుటుంబంలో నుండి వచ్చిన తనకు సాగునీటి రంగంలో ఉద్యోగం వచ్చినందుకు ఆనందంగా ఉందని చదివే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఇంతటి పోటీ ప్రపంచంలో రెండు ప్రభుత్వ కొలువు సాధించిన పల్లవిని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల వైపు పయనించాలని ఆకాంక్షించారు.

# క్రీడల్లో రాణించిన హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు



**హుజూర్‌నగర్ ( గరిడేపల్లి), మే 15 ( నినాదం న్యూస్):** ఈ నెల 13 మరియు 14 వ తేదీల్లో వనపర్తి జిల్లా మోజెర్ల గ్రామంలోని, ఉద్యాన కళాశాలలో, ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సూర్యపేట జిల్లా హార్టికల్చర్ పాలిటెక్నిక్, గడ్డిపల్లి, కరీంనగర్ జిల్లా రామగిరి ఖిల్లా, ఆదిలాబాద్ జిల్లా దస్నాపూర్, నాగర్కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ లోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు అనీ కెవికె మరియు డా.గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్, గడ్డిపల్లి కలశాల సెక్రటరీ డా. ఏం. స్నేహలత తెలియజేశారు. ఈ రాష్ట స్థాయి క్రీడా పోటీలలో క్రికెట్, ఖోఖో, వాలీబాల్, టెన్ని కాయిట్, రన్నింగ్, అథ్లెటిక్స్, క్యారమ్, చెస్ వంటి తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డా. గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లా నుంచి పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో సురుకుగా పాల్గొని క్రికెట్, వాలీబాల్, రంగోలి, ఫోక్ డాన్స్, క్విజ్, స్కిట్, డిబేట్, అథ్లెటిక్స్ అయిన లాంగ్ జంప్, షాట్ పూట్, రన్నింగ్ 100, 200 మరియు 400 మీటర్ల పరుగులో మొదట బహుమతి పొందారు. కోకో, క్యారమ్, టెన్ని కాయిట్, చెస్, దేశభక్తి గీతం, పోస్టర్ ప్రదర్శన లో రెండవ బహుమతి పొందారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన గడ్డిపల్లి, ఉద్యాన పాలిటెక్నిక్ కు ఓరల్ ఛాంపియన్షిప్ 2025 గా గెలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. జె. చీన పాల్గొని చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు, అనంతరం గెలిసిన విద్యార్థులకు బహుమతులను ను బహుకరించడం జరిగింది. ఈ రోజు గడ్డిపల్లి, డా. గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో, విజయోత్సవ ర్యాలీ మరియు అభినందన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను కెవికె మరియు కళాశాల సిబ్బందిని



అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన కళాశాల ఇంచార్జి మరియు కేవికే, శాస్త్రవేత్త సి. హెచ్. నరేష్ మరియు శాస్త్రవేత్తలు డి. ఆదర్శ్, ఎ. కిరణ్, టి. మాధురి, ఎన్. సుగంధి, ఆఫీసు సూపరిండెంట్ బి. ఉప్పేందర్, కలశాల ఆఫీసు సిబంది బి . సౌమ్య, డి. హర్షిణి, కృష్ణ మరియు 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయాన్ని..

# ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్



**సుల్తానాబాద్, మే 15 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ లో జిల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష ప్ర భుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయం,డం పింగ్ యార్డ్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ లు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగే ప్రవాసాలలు, ఔట్ పేషెంట్ల సంఖ్య పెరగాలని అన్నారు.జనరల్ వార్డ్ ,ఓపి రూము,మాతా శిశు వార్డు తదితర విభాగాల ను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచ నలు చేశారు. కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి స్త్రీ లను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.అ నంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లకు,రాజీవ్ యువ వికాసం పథకానికి లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధన ల ప్రకారం పూర్తి పారదర్శకంగా జరగాలని, లబ్ధిదారుల వివరాలను త్వరగా కలెక్టరేట్ కు సమ ర్పించాలని ఆదేశించారు.అనంతరం సుల్తానాబా ద్ మున్సిపల్ కేంద్రంలోని డంపింగ్ యార్డ్‌ను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ అవసరాలు పెరుగుతు న్న నేపథ్యం లో మరోచోట డంపింగ్ యార్డ్ ఏర్పా టుకు అనువైన స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్య టనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రమాదేవి, ఎంపిడిఓ దివ్య దర్శన్ రా వు,సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ నియజ్ ,సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం

- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**మహేశ్వరం, మే 15 (నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని పధుశ్రీపారడైజ్ కాలనీ ఎల్లమ్మ తండా మిషన్ భగీరథ నీటి దాహార్తి తీర్చడానికి ఎమ్మెల్యే నిధుల రూ.5 లక్షలతో పైప్లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పొల్యూషన్ నెంబర్ బాలాజీ సింగ్ ఠాకూర్ స్థానిక నాయకులు తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీచ్య నాయక్, జగన్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జవహర్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హీరా సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేనా నాయక్, చిన్న సాయి శివరాం ప్రేమ లక్ష్మి శారదా కవిత తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో

# ఎన్టీఆర్?

తాజా సమాచారం ప్రకారం సినీ పితామహుడిగా పరిశ్రమ కొనియాడే దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తుంది. ఈ ప్రాజెక్టు వెనుక రాజమౌళి, కార్తికేయ, వరుణ్ గుప్తా ప్రమేయం కూడా ఉందని టాక్. అంతే కాదు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధం కాగా, అది విన్న జూనియర్ ఎన్టీఆర్ చాలా ఎగ్జైట్ అయి ఓకే చేశారట. అయితే భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందటనే 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా అనౌన్స్ చేయగా, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ మూవీని తెరకెక్కించబోతున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, త్వరలో వెల్లడిస్తామని అప్పుడు చెప్పగా, ఆ తర్వాత దాని నోరు విప్పింది లేదు. కాని ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా పెద్దది. అలాంటి కథలను కచ్చితంగా ఇప్పటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. అందుకే జూనియర్ ఎన్టీఆర్ లాంటి నటు-డు అయితేనే ఈ ప్రాజెక్ట్ భాగా చేయగలరు. మరి ఇండియన్ సినిమా పుట్టుక, పెరుగుదలను తెలియజేస్తూ.. సినిమాలకి బీజం ఎక్కడ పడింది, ఎదిగే క్రమంలో ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది అనేది చిత్రంలో చూపించనున్నారట.



# తమిళనాట పెద్ద హిట్ కొట్టిన టూరిస్ట్ ఫ్యామిలీ



ఈ మధ్య తమిళంలో పెద్ద సినిమాలకంటే చిన్న సినిమాలే తమ హవా చూపిస్తున్నాయి. ఈ ఏడాదిలో వచ్చిన లబ్బర్ పందు, మెయ్యాళగన్, కుడుంబస్తాన్, డ్రాగన్ చిత్రాలు సూపర్ హిట్‌లు అందుకున్నాయి. అయితే ఇదే కోవలో చిన్న సినిమాగా వచ్చి సూపర్ హిట్‌గా నిలిచింది టూరిస్ట్ ఫ్యామిలీ. తమిళ నటులు శశికుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో నటించగా.. యోగి బాబు, మిథున్ జై శంకర్, కమలేష్ జెగన్, ఎం.ఎస్. భాస్కర్, రమేష్ తిలక్, భగవతి పెరుమాళ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. అభిషన్ జీవింత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన ప్రేక్షకులు చాలా బాగుందని ప్రశంసిస్తున్నారు. తలైవర్ రజనీకాంత్‌తో పాటు- నటు-డు శివకార్తికేయన్ కూడా ఈ సినిమా చూసి చిత్రబృందంని ప్రత్యేకంగా పిలిపించుకుని అభినందించారు. ఇదిలావుంటే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. కేవలం రూ.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.55 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. మరోవైపు తక్కువ బడ్జెట్‌తో రూపొందినప్పటికీ, 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రాలలో ఇది ఒకటిగా నిలిచింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా ఒక తమిళ కుటు-ంబం తమ స్వస్థలాన్ని విడిచిపెట్టి భారతదేశానికి శరణార్థులుగా వస్తారు. అనంతరం వారు చెన్నైలో కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ప్రయత్నిస్తారు. కానీ వాళ్లు ఎవరు అనేది చెప్పకుండా దాచిపెట్టాల్సి వస్తుంది. అలా దాచిపెడుతూ ఉండగా అనుకోకుండా రామేశ్వరం దగ్గర ఒక బాంబ్ బ్లాస్ట్ సంఘటన జరుగుతుంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేయడం మొదలుపెడతారు. అయితే ఈ కేసుకి వీరికి సంబంధంమేంటి.. శ్రీలంక నుంచి వచ్చిన ఈ ఫ్యామిలీకి ఎదురైన సమస్యలేమిటి అనేది ఈ సినిమా కథ.

# సరిగమకు ది ప్యారడైజ్ ఆడియో హక్కులు





హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో పాటలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తుంది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ సరిగమ మ్యూజిక్ రూ. 18 కోట్లకు 'ది ప్యారడైజ్' ఆడియో రైట్స్‌ని దక్కించుకున్నట్లు సమాచారం. నాని కెరీర్‌లో ఒక సినిమా ఆడియో హక్కులకు ఇంత పెద్ద మొత్తం రావడం ఇదే మొదటిసారని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదల కాకముందే ఆడియో హక్కులు ఇంత పెద్ద మొత్తానికి అమ్ముడుపోవడం చిత్ర యూనిట్‌కు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు- హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు- సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

# మ్యాన్ ఆఫ్ ద మ్యాన్షన్ హౌజ్



నందమూరి బాలకృష్ణ ఓ పాపులర్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా చేస్తున్నారు. అదీ కూడా ఆయనకు నచ్చిన బ్రాండ్ కావడం విశేషం. ఇంతకు ముందు ఆయన కొన్ని యాడ్స్ చేసినా... ఇది మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అని చెప్పాలి. బాలయ్య చేసిన కొత్త యాడ్ తాజాగా విడుదల చేశారు. బాలయ్య కు ఇష్టమైన డ్రింకింగ్ బ్రాండ్ ఏది? అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అమెరికా వెళ్లినా సరే తన వెంట మ్యాన్షన్ హౌస్ తీసుకుని వెళతారని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన చిన్న అల్లుడు చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఎప్పుడూ దాని గురించి బాలయ్య తన నోటి వెంట చెప్పింది లేదు. కానీ ఈసారి ఏకంగా ఈ బ్రాండ్ పై యాడ్ చేసి షాక్ ఇచ్చాడు. ఈ యాడ్‌లో బాలయ్య లుక్ అదిరిపోయింది. అయితే ఆహా తెలుగు ఓటీటీలో ఆయన హోస్ట్ గా చేసిన 'అన్‌స్టాపబుల్' టాక్ షోకి మ్యాన్షన్ హౌస్ అడ్వర్టయిజింగ్ స్పాన్సర్ అయింది. అప్పుడు మొదటిసారి బాలయ్య నోటి వెంట మ్యాన్షన్ హౌస్ అని వచ్చింది. ఇప్పుడు డైరెక్ట్ గా ఆ సంస్థకు ఆయన ప్రచారం చేస్తూ ఒక వాణిజ్య ప్రకటన చేయడం విశేషం ప్రజెంట్ ఈ యాడ్ వైరల్ అవుతుంది.



## రియాల్టీ షో కోసం రూ.25 కోట్లు..

బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె తోపు హీరోయిన్. హిందీ చిత్రపరిశ్రమలో దాదాపు 70 సినిమాలకు పైగా సినిమాల్లో నటించింది. అందం, అభినయంతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. 1980 నుంచి ఇప్పటివరకు సినీరంగుల ప్రపంచంలో అద్భుతమైన నటనతో తనదైన ముద్రవేసింది. ఆమె అందం, అభినయానికే కాదు.. ఆమె డ్యాన్స్ స్కిల్స్ చూసి ముగ్దులైన ఫ్యాన్స్ ఎంతో మంది ఉన్నారు. అప్పట్లో ఆమె కుర్రాళ్ల కలల రాణి. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మాధురి దీక్షిత్. ఈరోజు (మే 15) ఆమె పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమెకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు ఫ్యాన్స్. మాధురి దీక్షిత్ 17 ఏళ్ల వయసులోనే చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం ఆమె వయసు 56 సంవత్సరాలు. ఇప్పటికీ ఇండస్ట్రీలో యాక్టివ్ గా ఉంది. ఇదిలా ఉంటే.. మాధురి దీక్షిత్ మొత్తం ఆస్తుల విలువ రూ.250 కోట్లపైగా ఉంటుంది. ప్రస్తుతం ఒక్క సినిమాకు రూ.4 నుంచి రూ.5 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుందని టాక్. అలాగే మాధురీ దీక్షిత్ ప్రొఫెషనల్ డ్యాన్సర్. ఆమె ఎన్నో సూపర్ హిట్ సాంగ్స్ తో అద్భుతమైన డ్యాన్స్ తో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇప్పుడు ఒక డ్యాన్స్ రియాల్టీ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తుంది. అయితే ఆ రియాల్టీ షోకు జడ్జిగా ఉండేందుకు ప్రతి సీజన్ కు రూ.25 కోట్లు తీసుకుంటుందని సమాచారం. అలాగే ఒక ప్రకటనలో నటించడానికి రూ.8 కోట్లు తీసుకుంటుందని టాక్. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. సినిమాలే కాకుండా మాధురీ దీక్షిత్ వెబ్ సిరీస్ సైతం చేస్తుంది. ఆమె నటించిన ది ఫేమ్ గేమ్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ఈ సిరీస్ నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741